

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా అన్నమయ్య జిల్లా : సంపుటి : 251 మంగళవారం 27 సెప్టెంబర్ 2026 పేజీలు 12 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar



చెల్లి, మేనకోడలి విషయంలో జగన్ భిన్నంగా వ్యవహరిస్తున్నారు: నారా లోకేశ్

కదిలించే వార్త అక్టోబర్ 26

- వైసీపీ అధినేత జగన్‌పై మంత్రి నారా లోకేశ్ తీవ్ర విమర్శలు
- మేనకోడలి పెళ్లికి మేనమామగా దీవించాల్సింది పోయి అడ్డుకుంటున్నారని ఆరోపణ
- సొంత కుటుంబం పట్లనే అలా ఉంటే, రాష్ట్ర మహిళలను ఏం చూసుకుంటారని వ్యాఖ్య
- మంగళగిరి నియోజకవర్గంలో టీడీపీలోకి పలువురు వైసీపీ, సీపీఎం నేతల చేరిక

వైసీపీ అధినేత జగన్ పై ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సొంత కుటుంబ సభ్యుల విషయంలోనే జగన్ వ్యవహరిస్తున్న తీరు దారుణంగా ఉందని ట్వీట్ చేశారు. ప్రతి కుటుంబంలో మేనకోడలి పెళ్లికి మేనమామ అన్నీతానై ఆశీర్వదించి పంపుతాడని, కానీ జగన్ మాత్రం అందుకు భిన్నంగా ప్రవర్తిస్తున్నారని లోకేశ్ తెలిపారు. దివంగత వైఎస్సార్ సొంత ఇంట్లో ఆయన మనవరాలి పెళ్లి జరగకుండా జగన్ అడ్డుకుంటున్నారని లోకేశ్ ఆరోపించారు. "సొంత చెల్లెలి విషయంలోనే ఇలా ప్రవర్తిస్తే, గత ఐదేళ్లలో రాష్ట్రంలోని మహిళలను, సోదరీమణులను ఆయన ఎలా చూసుకున్నారో ప్రజలకు ఇప్పటికే అర్థమైంది" అని లోకేశ్ వ్యాఖ్యానించారు. సొంత

- మిగతా2లో

అర్ణబ్ తుపాను ఎక్కడా కూడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకూడదు..

- అధికారులకు చంద్రబాబు కీలక ఆదేశాలు
- అర్ణబ్ తుపాను ముప్పు నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని అధికారులకు స్పష్టమైన ఆదేశం
- బాపట్ల-విశాఖ మధ్య తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక
- గంటకు 140 కిలోమీటర్ల వేగంతో గాలులు, ఏపీ తీరానికి రెడ్ అలర్ట్ జారీ
- తీరప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్లకు సూచన



కదిలించే వార్త అక్టోబర్ 26

బంగాళాఖాతంలో ఏర్పడిన 'అర్ణబ్' తుపాను ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార యంత్రాంగాన్ని పూర్తిస్థాయిలో అప్రమత్తం చేశారు. తుపాను కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడటమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో తుపానును ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. తుపాను గమనాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, దాని తీవ్రతకు అనుగుణంగా ప్రజలను అప్రమత్తం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. "తుపాను ప్రభావంతో కురిసే వర్షాలు, వీచే గాలులు, సంభవించే వరద ప్రవాహాల తీవ్రతను ముందుగానే అంచనా వేయాలి. గతంలో వచ్చిన తుపానుల సమాచారాన్ని విశ్లేషించి రైతులకు,

- మిగతా2లో



జనసేనకు మద్దతుగా హైపర్ ఆది ప్రచారం

కదిలించే వార్త అక్టోబర్ 26

- ఏపీ పురపాలక ఎన్నికల ప్రచారంలో హైపర్ ఆది
- పిఠాపురంలో జనసేన అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం
- పవన్‌కు గెలుపును గిఫ్ట్‌గా ఇవ్వాలని ఓటర్లకు పిలుపు

2

రేపు, ఎల్లుండి సొంత నియోజకవర్గంలో జగన్ పర్యటన



కదిలించే వార్త అక్టోబర్ 26

- జగన్ రెండు రోజుల పులివెందుల పర్యటన
- రేపు ఉదయం పులివెందులకు చేరుకోనున్న మాజీ సీఎం
- భాకరాపురం క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటు
- రాత్రికి అక్కడే బస చేసి, బుధవారం తిరిగి తాడేపల్లికి పయనం

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తన సొంత నియోజకవర్గమైన పులివెందులలో రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ నెల 27, 28 తేదీల్లో (మంగళ, బుధవారాల్లో) ఆయన పర్య టన ఖరారైంది. ఈ సందర్భంగా రేపు, ఎల్లుండి ఆయన స్థానిక ప్రజలకు అందు బాటులో ఉండనున్నారు. పర్యటన షెడ్యూల్ ప్రకారం, జగన్ మంగళవారం(27వ తేదీ) ఉదయం 10:30 గంటలకు తాడేపల్లి నుంచి బయలుదేరి పులివెందులకు చేరుకుంటారు

- మిగతా2లో

ఎస్సై ప్రియాంకపై గుంటూరు ఎస్పీకి విడదల రజని ఫిర్యాదు

కదిలించే వార్త అక్టోబర్ 26



- మహిళా ఎస్సై తనతో అనుచితంగా ప్రవర్తించి కిందకు తోసేశారని రజని ఆరోపణ
- రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని విమర్శ
- ఎస్సైపై చర్యలు తీసుకోకపోతే కోర్టుకు వెళతామని హెచ్చరిక

2

ఎన్టీఆర్ దూరదృష్టి ప్రశంసనీయం: ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

కదిలించే వార్త అక్టోబర్ 26



2



అవి ఏకగ్రీవాలు కాదు.. కూటమి పార్టీలు చేసిన బలాత్కారాలు: షర్మిల

కదిలించే వార్త అక్టోబర్ 26

- స్థానిక సంస్థల ఏకగ్రీవాలపై షర్మిల ఫైర్
- కూటమి ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడిందని విమర్శ
- ఈసీ, పోలీసు వ్యవస్థలను కూటమి నిర్వీర్యం చేసిందని వ్యాఖ్య
- ఏకగ్రీవ ఫలితాలను నిలిపివేసి, విచారణ జరపాలని డిమాండ్

2

విశాఖ స్థానిక ఎన్నికలు: 'సేల్' వర్సెస్ 'సేవ్'.. వైసీపీ కొత్త నినాదం

కదిలించే వార్త అక్టోబర్ 26

- విలువైన నగర భూములను కార్పొరేట్లకు అమ్ముతున్నారని వైసీపీ ఆరోపణ
- ప్రభుత్వంపై మేయర్ అభ్యర్థి వరుదు కల్యాణి, మాజీ మంత్రుల విమర్శలు
- 'సేవ్ విశాఖ' పేరుతో ప్రత్యేక పోస్టర్ ? ఆవిష్కరించిన వైసీపీ నేతలు



గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) ఎన్నికలు 'సేల్ విశాఖ', 'సేవ్ విశాఖ' మధ్య జరుగుతున్నాయని వైసీపీ మేయర్ అభ్యర్థి, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, మాజీ మంత్రులు కురసాల కన్నబాబు, గుడివాడ అమర్నాథ్ అన్నారు. వైసీపీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ 'సేవ్ విశాఖ' పేరుతో ఓ పోస్టర్‌ను

- మిగతా2లో

అర్ణబ్ తుపాను: ఎక్కడా కూడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకూడదు..

-మొదటిపేజీ తరువాయి:

ప్రజలకు నిరంతరం హెచ్చరికలు జారీ చేయాలి. ఎలాంటి నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది" అని చంద్రబాబు అన్నారు. తీరప్రాంతాల్లోని ప్రజలను వెంటనే గుర్తించి, సమీపంలోని తుపాను షెల్టర్లకు తరలించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, ఆర్టీజీఎస్, వివత్తు నిర్వహణ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వివిధ జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులు వర్చువల్ విధానంలో హాజరై తమ జిల్లాల్లోని పరిస్థితులను, తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రికి వివరించారు. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం, 'అర్ణబ్' తుపాను అక్టోబర్ 26 అర్ధరాత్రికి తీవ్ర తుపానుగా, 27న అతి తీవ్ర తుపానుగా బలపడనుంది. అక్టోబర్ 28వ తేదీ ఉదయం బాపట్ల--విశాఖపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉంది. తీరం దాటే సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్లు, గరిష్ఠంగా 140 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీచే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 27, 28 తేదీల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని, అందువల్ల ఆంధ్రప్రదేశ్, దక్షిణ ఒడిశా తీరప్రాంతాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు వాతావరణ శాఖ ప్రకటించింది.

రేపు, ఎల్లుండి సొంత నియోజకవర్గంలో జగన్ పర్యటన

-మొదటిపేజీ తరువాయి:

అనంతరం భాకరాపురంలోని తన క్యాంపు కార్యాలయానికి వెళ్లి, అక్కడ ప్రజలను కలుసుకుంటారు. వారి సమస్యలు, వినతులను స్వీకరించేందుకు అందుబాటులో ఉంటారు. ఆ రోజు రాత్రికి పులివెందులలోని తన నివాసంలోనే బస చేస్తారు. రెండు రోజుల పర్యటన ముగించుకుని బుధవారం (28వ తేదీ) ఉదయం ఆయన పులివెందుల నుంచి తిరిగి తాడేపల్లిలోని తన నివాసానికి బయలుదేరి వెళ్లనున్నారు.

జనసేనకు మద్దతుగా హైపర్ ఆది ప్రచారం

-మొదటిపేజీ తరువాయి:

ందుకుంది. ప్రధాన పార్టీల నాయకులు, అభ్యర్థులు విస్తృతంగా పర్యటిస్తున్న వేళ, కూటమి తరపున స్టార్ క్యాంపెయినర్లు కూడా ప్రచార బరిలోకి దిగుతున్నారు. ఇందులో భాగంగా సినీ నటుడు, జనసేన స్టార్ క్యాంపెయినర్ హైపర్ ఆది పిఠాపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పిఠాపురం పట్టణంలో ప్రచార కార్యక్రమంలో ఆది పాల్గొన్నారు. జనసేన మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థి దానం లాజర్ బాబు, కౌన్సిలర్ అభ్యర్థులు సునీత, కామేశ్వరిలకు మద్దతుగా ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా హైపర్ ఆది మాట్లాడుతూ, "పవన్ కల్యాణ్ అంటే అభివృద్ధి, అభివృద్ధి అంటే పిఠాపురం. అలాంటి పిఠాపురంలో మన గాజు గ్లాసును గెలిపించాలి. పవన్ కల్యాణ్ బలపరిచిన నాయకులను మనం గెలిపించుకుని ఆయనకు గిఫ్ట్‌గా ఇవ్వాలి. అప్పుడే మరింత అభివృద్ధి జరుగుతుంది" అని ఓటర్లకు పిలుపునిచ్చారు.

ఎస్సై ప్రియాంకపై గుంటూరు ఎస్పీకి విడదల రజని ఫిర్యాదు

-మొదటిపేజీ తరువాయి

మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు విడదల రజని చిలకలూరిపేటలో జరిగిన పరిణామాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనతో అనుచితంగా ప్రవర్తించి, కిందకు తోసివేసిన ఎస్సై ప్రియాంకపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె గుంటూరు జిల్లా ఎస్పీ జగదీశ్‌కు అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఎస్ఐపై సరైన చర్యలు తీసుకోకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. ఎస్పీని కలిసిన అనంతరం విడదల రజని మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజాస్వామ్యబద్ధమైన పాలన జరగడం లేదని, కేవలం రెడ్ బుక్ రాజ్యాంగం మాత్రమే అమలవుతోందని ఆరోపించారు. పోలీసులు చట్టాన్ని కాపాడాల్సింది పోయి, అధికార పార్టీకి మద్దతుగా నిలుస్తున్నారని విమర్శించారు. చిలకలూరిపేటలో తమ పార్టీ అభ్యర్థులను బెదిరింపులకు గురిచేస్తూ, కిడ్నాప్‌లు చేసి నామినేషన్లు ఉపసంహరించుకునేలా ఒత్తిడి చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఇలాంటి బెదిరింపులకు భయపడబోమని, ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలు సరికాదని అన్నారు.

విశాఖ స్థానిక ఎన్నికలు: 'సేల్' వర్సెస్ 'సేవ్'.. వైసీపీ కొత్త నినాదం

-మొదటిపేజీ తరువాయి

ఆవిష్కరించారు. అధికారంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వం విలువైన నగర భూములను కార్పొరేట్ సంస్థలకు నామమాత్రపు ధరలకు కట్టబెడుతోందని, తద్వారా నగరాన్ని 'సేల్ విశాఖ'గా మారుస్తోందని వారు ఆరోపించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి కన్నబాబు మాట్లాడుతూ... పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా వేల ఎకరాలను కార్పొరేట్లకు అప్పగించడం ఏంటని మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే 'బ్లూ విశాఖ' పేరుతో బీచ్‌ల అభివృద్ధి, పర్యాటకం, పారిశుద్ధ్యం, తాగునీరు, పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తామని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్సీ వరుదు కల్యాణి హామీ ఇచ్చారు.

అవి ఏకగ్రీవాలు కాదు.. కూటమి పార్టీలు చేసిన బలాత్కారాలు: షర్మిల

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో నమోదైన ఏకగ్రీవాలపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇవి ప్రజల ఆమోదంతో జరిగిన ఏకగ్రీవాలు కావని, అధికార మదంతో కూటమి పార్టీలు చేసిన బలాత్కారాలని ఆమె ఆరోపించారు. ఈ మేరకు సోమవారం ఆమె సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. అధికార కూటమి అరాచకాలకు ఈ ఏకగ్రీవాలు నిదర్శనమని, ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని తీవ్రంగా విమర్శించారు. షర్మిల తన ప్రకటనలో, "రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను 'కూటమి కమిషన్'గా మార్చారు. నడిరోడ్డుపై రాజ్యాంగాన్ని ఖూనీ చేసి, పోలీసు వ్యవస్థను బానిసగా మార్చి, ప్రతిపక్ష అభ్యర్థుల పత్రాలు చించివేసి, వారిని భయభ్రాంతులకు గురిచేశారు. రక్తపాతంతో ప్రజాస్వామ్యాన్ని కాలరాసిన ఘనత కూటమి పార్టీలది" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో 16 మున్సిపాలిటీలు, 639 వార్డులు, 4 జెడ్పీటీసీలు, 32 ఎంపీటీసీ స్థానాల్లో జరిగినవి ఏకగ్రీవాలు కాదని, కూటమి సృష్టించిన భయోత్పాతానికి నిదర్శనాలని ఆమె అన్నారు. ఇది ప్రభంజనం కాదని, కూటమి రాజకీయ నిస్తేజమని అభివర్ణించారు. గత వైసీపీ ప్రభుత్వంతో పోలుస్తూ షర్మిల, కూటమి ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. "ఆనాడు వైసీపీ చేసిందని నేడు మీరు చేస్తారా? వాళ్లు గడ్డి తిన్నారని, మీరు అదే తింటారా? కూటమి ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం లేదా? బలవంతపు ఏకగ్రీవాల పేరుతో ఈ విచక్షణా రాహిత్యం ఎందుకు?" అని ఆమె ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ బలవంతపు ఏకగ్రీవాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన షర్మిల డిమాండ్ చేశారు. ఏకగ్రీవాల ఫలితాలను నిలిపివేసి, పూర్తిస్థాయిలో విచారణ జరపాలని కోరారు. ఈ విషయంలో ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించి ప్రజల హక్కులను కాపాడాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

చెల్లి, మేనకోడలి విషయంలో జగన్ భిన్నంగా వ్యవహరిస్తున్నారు: నారా లోకేశ్





-మొదటిపేజీ తరువాయి:

కుటుంబానికే న్యాయం చేయలేని వ్యక్తి, రాష్ట్ర ప్రజలకు ఏం చేస్తారని ఆయన ప్రశ్నించారు. లోకేశ్ సమక్షంలో చేరికలు మరోవైపు, ఉండవల్లిలోని తన నివాసంలో పలువురు నేతలను నారా లోకేశ్ టీడీపీలోకి ఆహ్వానించారు. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన సీపీఎం నేతలు శివన్నారాయణ (కొలనుకొండ), ముసలి జ్యోతిబసు (ఆత్మకూరు)లతో పాటు వైసీపీ నేతలు నూతలపాటి యూనస్ (చిలువూరు) టీడీపీలో చేరారు. వీరందరికీ లోకేశ్ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. వీరితో పాటు పెద్ద సంఖ్యలో వైసీపీ, సీపీఎం కార్యకర్తలు కూడా టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.

చెన్నకేశవరావు (పేరుకలపూడి), ఉయ్యూరు వెంకటేశ్వరరావు (ఈమని), ముద్రబోయిన శ్రీను, షేక్

ఎన్టీఆర్ దూరదృష్టి ప్రశంసనీయం: ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

-మొదటిపేజీ తరువాయి


-విజయవాడలో ఎన్టీఆర్ వర్సిటీ 40వ వార్షికోత్సవం


-ముఖ్య అతిథిగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

-విద్యా, వైద్య రంగాలకు ఎన్టీఆర్ సేవలను కొనియాడిన ఉపరాష్ట్రపతి

భవిష్యత్తులో డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నుంచి నోబెల్ బహుమతి గ్రహీతలు రావాలని భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఆశాభావం వ్యక్తం చేశారు. వర్సిటీ 40వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యా, వైద్య, సంక్షేమ, సాంస్కృతిక రంగాలతో పాటు తెలుగు భాషాభివృద్ధికి దివంగత ఎన్టీ రామారావు అందించిన సేవలను ఆయన కొనియాడారు. దేశంలోనే తొలి హెల్త్ యూనివర్సిటీని స్థాపించడంలో ఎన్టీఆర్ చూపిన దూరదృష్టి ప్రశంసనీయమని అన్నారు. తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా చెన్నైకి తాగునీరు అందించిన ఆయన మానవతా దృక్పథాన్ని గుర్తుచేశారు. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో వికసిత భారత్ 2047 లక్ష్యానికి అనుగుణంగా గత 12 ఏళ్లలో దేశవ్యాప్తంగా మెడికల్ కాలేజీలు, సీట్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని రాధాకృష్ణన్ తెలిపారు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు కొత్త పరిష్కారాలు కనుగొనేందుకు వర్సిటీ విద్యార్థులు అంతర్జాతీయ పరిశోధనల్లో రాణించాలని సూచించారు.వైద్య రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ టెక్నాలజీల ప్రాధాన్యం పెరుగుతున్నప్పటికీ, వైద్యులు మానవత్వాన్ని ఎన్నడూ మరువరాదని ఆయన హితవు పలికారు. రోగుల పట్ల కరుణ, మానవత్వం, ఆత్మీయత చూపడమే వైద్య వృత్తిలో అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. సమాజంలో మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు, దాని దుష్ప్రభావాలపై విస్తృత అవగాహన కల్పించేందుకు వైద్యులు, యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

'అర్ణాబ్' తీవ్రతను గుర్తించిన ఇస్రో శాటిలైట్.. తీర ప్రాంతాల అప్రమత్తం





-బంగాళాఖాతంలో వేగంగా బలపడుతున్న 'అర్ణాబ్' తుపాను

-ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదులుతున్న నేపథ్యంలో రెడ్ అలర్ట్ జారీ

-అక్టోబర్ 28న బాపట్ల-విశాఖ మధ్య తీరం దాటే అవకాశం

-తీరం దాటే సమయంలో గంటకు 140 కి.మీ. వేగంతో పెనుగాలులు

-తుపాను తీవ్రతను స్పష్టం చేసిన ఇస్రో శాటిలైట్ చిత్రాలు

కదిలించే వార్త అక్టోబర్ 26

బంగాళాఖాతంలో ఏర్పడిన 'అర్ణాబ్' తుపాను అత్యంత వేగంగా బలపడుతూ ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొస్తోంది. ఈ తుఫాను కదలికలను ఇస్రో శాటిలైట్లు స్పష్టంగా చిత్రీకరించాయి. తుపాను తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఆంధ్రప్రదేశ్, దానిని ఆనుకుని ఉన్న దక్షిణ ఒడిశా తీర ప్రాంతాలకు రెడ్-లెవెల్ తుపాను హెచ్చరికను జారీ చేసింది. దీంతో తీర ప్రాంతాల్లో ఆందోళన మొదలైంది. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం, ఈ తుపాను సోమవారం (అక్టోబర్ 26) అర్ధరాత్రి నాటికి తీవ్ర తుపానుగా మారనుంది. అనంతరం మరింత బలపడి, అక్టోబర్ 27 నాటికి అతి తీవ్ర తుపానుగా పరిణామం చెందే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇస్రో పంపిన ఉపగ్రహ చిత్రాలలో దట్టమైన మేఘాలు, స్పష్టమైన కేంద్రకంతో ఈ తుపాను వ్యవస్థీకృతంగా బలపడుతున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ తుపాను తూర్పు-మధ్య, పశ్చిమ-మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉంది. ఇది విశాఖపట్నానికి ఆగ్నేయంగా సుమారు 650 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. తొలుత వాయువ్య దిశగా కదిలి, ఆ తర్వాత వాయువ్య దిశగా తిరిగి ఏపీ తీరం వైపు ప్రయాణిస్తుందని తెలిపారు. అక్టోబర్ 28వ తేదీ ఉదయం సమయంలో ఈ తుపాను బాపట్ల, విశాఖపట్నం మధ్య, యానాంకు సమీపంలో తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. తుపాను తీరం దాటే సమయంలో గాలి వేగం గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వరకు ఉండవచ్చని, కొన్ని సమయాల్లో గంటకు 140 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీచే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో తీర ప్రాంత ప్రజలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు అన్ని రకాల సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

విజయవాడకు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్..





-ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రూబీ జూబ్లీ వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరు

-ఉపరాష్ట్రపతిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించిన మంత్రి లోకేశ్

-మధ్యాహ్నం తిరుపతికి బయలుదేరనున్న ఉపరాష్ట్రపతి

కదిలించే వార్త అక్టోబర్ 26

భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ సోమవారం ఆంధ్రప్రదేశ్ పర్యటనకు విచ్చేశారు. ఆయన ప్రత్యేక విమానంలో విజయవాడ సమీపంలోని గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు ఘనంగా స్వాగతం పలికింది. ఉపరాష్ట్రపతికి రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో పాటు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పుష్పగుచ్ఛం అందించి ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, పలువురు ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. అనంతరం మంత్రి నారా లోకేశ్ ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌ను శాలువాతో సత్కరించి, రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక ప్రత్యేక జ్ఞాపికను బహూకరించారు. విజయవాడలోని అంబేద్కర్ కళావేదికలో జరగనున్న డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం 40వ వార్షికోత్సవ (రూబీ జూబ్లీ) వేడుకల్లో ఉపరాష్ట్రపతి ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం ఆయన మధ్యాహ్నం తిరుపతికి బయలుదేరి వెళ్లనున్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి బాటలు వేయండి

-వైసిపి అభ్యర్థుల గెలుపులక్ష్యంగా ఇంటింటి ప్రచారం
-మాజీ మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి
పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 26

రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో, పులివెందుల మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, సంక్షేమ వథకాల అమలుకు వైసిపి బలవరిచిన వైర్పర్సన్ ప్రమీలమ్మ 24 వ వార్డు కౌన్సిలర్ ప్రభావతి అభ్యర్థులను గెలిపించాలని పులివెందుల మాజీ మున్సివల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, వైయస్ కిరణ్ కుమార్ రెడ్డి ,వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి మరియు వైకాపా నాయకులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి, ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారం, కొనసాగిస్తు,, ,మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 24 వ వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించగా వార్డు ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్





రెడ్డి వార్డు ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలోనే పులివెందుల మున్సిపాలిటీ ఎంతో అభివృద్ధి చెందిందని, జగన్మోహన్ రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి వథకాలు సంక్షేమాన్ని వివరిస్తూ,ప్రతి గడపను సందర్శిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వారికి భరోసా కల్పిస్తూ ఫ్యాన్ గుర్తుకు తమ విలువైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తూ ప్రచార కార్యక్రమాలు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వీరారెడ్డి వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కమల్ అమృత్ వాణి-297



ప్రశ్నోద్భవా జిజ్ఞాసా పరిశోధస్య జన్మభూ॥
ప్రమాణపరిశీలాభ్యాం నూతనజ్ఞానం జాయతే॥
తాత్పర్యం. మదిలో మెదిలిన ఒక చిన్న ప్రశ్నే కొత్త ఆవిష్కరణలకు ఆరంభం కావచ్చు.ఎందుకు? ఎలా? అనే సందేహాలు మనల్ని అన్వేషణ వైపు నడిపిస్తాయి.అయితే ప్రశ్నించడం మాత్రమే సరిపోదు;సమాధానాన్ని ఆధారాలతో పరిశీలించడం కూడా అవసరం.ఊహను నిజమని భావించకుండా,సాక్ష్యాలను సేకరించి, ఫలితాలను పరీక్షించాలి.ఒకసారి వచ్చిన సమాధానంతోనే ఆగిపోకుండా కొత్త ఆధారాలు లభిస్తే మన అభిప్రాయాన్ని సవరించుకోవాలి. ఇలాంటి పరిశోధనా దృక్పథం అపనమ్మకాలను తగ్గించి,సమస్యలకు ఆధారబద్ధమైన పరిష్కారాలను కనుగొనడంలో తోడ్పడుతుంది. ప్రశ్నతో మొదలైన అన్వేషణే జ్ఞానానికి కొత్త ద్వారాలను తెరుస్తుంది.

✍కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తా,

-కోమన్నూతల గ్రామంలో ఎన్నికల ప్రచారం
-మారెడ్డి భరత్ రెడ్డిలి మారెడ్డి లత రెడ్డి
లింగాల కదిలించే వార్త అక్టోబర్ 26

లింగాల మండలంలోని కోమన్నూతల,చెరోపల్లే గ్రామలలో సోమవారం పులివెందుల నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌చార్జ్ లిమారెడ్డి భరత్ రెడ్డి, పులివెందుల మండల మాజీ జడ్పీటీసీ మారెడ్డి లత రెడ్డి లింగాల మండల టీడీపీ అధ్యక్షులు విశ్వనాథ రెడ్డి సతీమణి, లింగాల మండల కూటమి జడ్పీటీసీ అభ్యర్థి యమ్మనూరు సరళ దేవిలి తో కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మారెడ్డి భరత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి లి నారా చంద్రబాబు నాయుడులి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి



కోసం లి బీటెక్ రవిలి చేస్తున్న కృషిని ప్రజల్లోకి తీసుకెళ్తూ, ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కోమన్నూతల గ్రామంలో ప్రజలను కలుసుకొని, వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, పులివెందుల నియోజకవర్గ అభివృద్ధికి సమష్టిగా కృషి చేస్తామని మారెడ్డి భరత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల టీడీపీ ఇంచార్జ్ దేవిరెడ్డి సంజీవ రెడ్డి,లింగాల మండల సింగిల్ విండో అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి, జొన్నలగడ్డ ధనుంజయ నాయుడు,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ, ఎన్‌డీఏ కూటమి ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉంది

-గ్లోబల్స్ కూడా ఆశ్చర్యపోయేలా వైసీపీ నాయకుల తీరు
-ప్రజాస్వామ్యబద్ధంగా గెలవాలనే ఆలోచనే లేని వ్యక్తి జగన్‌లి
-ప్రశాంతంగా ఉన్న రాయలసీమలో జగన్ మళ్లీ ఫ్యాక్షన్ సంస్కృతిని తీసుకొస్తున్నాడులి
-రాష్ట్రంలో జరుగుతున్నహింసకు జగన్ బాధ్యత వహించాలిలి
-నాడు నేరాలు -- నేడు ప్రవచనాలు చెబుతున్న వైసీపీలి
-ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి విజయవాడ
పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 26


గత పది రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో వైసీపీ నాయకులు అడ్డంకులు సృష్టిస్తూ, దుష్ప్రచారం చేస్తూ ఉన్నారు. వారి వైఖరి చూస్తుంటే "ఆదలేక మధ్యలో ఓడినట్లు" అనే సామెత గుర్తుకు వస్తోందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ ఎద్దేవా చేశారు. సోమవారం టీడీపీ కేంద్రకార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగన్ తమ వక్రిక, ఛానల్, సోషల్ మీడియా, పెయిడ్ ప్రచారాల ద్వారా రాష్ట్రంలో ఏదో గందరగోళం జరుగుతున్నట్లు చిత్రీకరిస్తూ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. వైసీపీ అబద్ధపు ప్రచారాన్ని చూస్తే గోబెల్స్ కూడా ఆశ్చర్యపోయేవాడు. సాక్షి పత్రిక, సాక్షి ఛానల్ ద్వారా జగన్మోహన్ రెడ్డి శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతున్న ఎన్నికలను విచ్ఛిన్నం చేసి రాష్ట్రాన్ని అస్థిరపరచాలనే దురుద్దేశంతో ప్రచారం చేస్తున్నారు. సుప్రీంకోర్టు సూచనల మేరకు ఎన్నికల సంఘం కొన్ని ప్రాంతాల్లో, మైదుకూరు మున్సిపాలిటీలో మళ్లీ నామినేషన్లు వేయడానికి అవకాశం కల్పించింది. కడప, తిరుపతి, రాజంపేటలో నామినేషన్లు వేసిన వైసీపీ మైదుకూరులో ఒక్క స్థానానికి కూడా నామినేషన్ ఎందుకు వేయలేదో జగన్మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలి. పుంగనూరు, పులివెందులలో జడ్పీటీసీలకు నామినేషన్లు వేసి, ఎంపీటీసీలకు వేయకుండా వదిలేశారు. ఇది కేవలం కోర్టుల్లో, ఎన్నికల సంఘంపై ఇబ్బంది కలిగించడానికే తప్ప ప్రజాస్వామ్యబద్ధంగా పోటీ చేయాలనే ఆలోచన వారికి లేదు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న హింసాత్మక చర్యలకు జగన్మోహన్ రెడ్డి ఆదేశాలే కారణం. రెండు నెలల క్రితం ఆయనే "ఏకగ్రీవం అయితే ఇన్‌చార్జ్‌కు టికెట్ ఇవ్వము" అని చెప్పి కార్యకర్తలను రెచ్చగొట్టారు. ప్రశాంతంగా ఉన్న రాయలసీమ, పల్నాడు ప్రాంతాల్లో మళ్లీ ఫ్యాక్షన్ సంస్కృతిని తీసుకొస్తున్నారు. ఇది అత్యంత ప్రమాదకరం. మేనకోడలి పెళ్లికి భద్రత లేదని జగన్ రెడ్డి నాటకాలు ఆడుతున్నారు. గతంలో తాడేపల్లిలో సంక్రాంతి, దసరా, క్రిస్మస్ సంబరాలు వందలాది మందితో జరుపుకున్నప్పుడు భద్రత గుర్తుకు రాలేదా? శుభకార్యాల్లో కూడా అడ్డుపడే ఆయన మానసిక స్థితి ఆలోచించదగినది. గతంలో తుపాకులు, బాంబులు చేతబట్టి ఊళ్లపై దాడులు చేసినవారు, పోలింగ్ బూత్‌లపై దాడులు చేసినవారు ఈరోజు శాంతి ప్రవచనాలు వలుకుతున్నారు. 2021 బాధితులకు ప్రతీకారం తీర్చుకునే అవకాశం వచ్చింది. అయినా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు బాబు సూచన మేరకు అణచుకొని శాంతియుతంగా ఉన్నారు. జడ్పీటీసీలకు వైసీపీ 1817 నామినేషన్లు వేయగా, తెలుగుదేశం పార్టీ 2078 వేసింది. ఎంపీటీసీలకు వైసీపీ 20,556, తెలుగుదేశం పార్టీ 22,013 నామినేషన్లు వేశారు. మొత్తం జడ్పీటీసీలకు 5,724, ఎంపీటీసీలకు



51,902 నామినేషన్లు వచ్చాయి. ఇంతమంది నామినేషన్లు వేసిన తర్వాత కూడా "అడ్డుకుంటున్నారు" అని చెప్పడం వితండవాదనే. ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా ఎన్నికలు జరగాలి. తెలుగుదేశం పార్టీ, ఎన్‌డీఏ కూటమి ఎప్పుడూ ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉంటుంది. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గుర్తించి ఎన్‌డీఏ అభ్యర్థులందరినీ గెలిపించాలని రాష్ట్ర ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు.

మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు,

పులివెందుల అర్బన్ కదిలించే వార్త అక్టోబర్ 26



పులివెందుల పట్టణ లోని గుంత బజార్ సమీపంలో ఉన్న ఎంతో పురా తనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారాన్ని పురస్క రించుకొని శ్రీ మిట్టమ ల్లేశ్వరుని విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారుజామున నుం డి స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు రుద్ర, శివ స్వాముల ఆధ్వ ర్యంలో స్వామివారికి పంచా మృత అ భిషేకం, భస్మాభిషేకం, సహస్ర నామ అష్టోత్తర శతనామావళి, భీష్మాభిషేకం, లిం గా ష్టకం మహా మంగళ హారతులు తదితర పూజా కైకర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శ నమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ శివాలయం లో ప్రతిరోజు విశేష పూజలు ధూప, దీప, నైవేద్యాలు, ఘనం గా నిర్వహించడం జరు గుతోందని అన్నారు. సోమవారం పురస్కరిం చుకొని ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వ హించడం జరిగిందన్నారు. అనంతరం అనంతరం ఆలయ నిర్వా హకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు, భక్తులు, ఎండోమెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జడ్పీటీసీ ఎన్నికల ప్రచారంపై టీడీపీ నేతలతో రఘునాథరెడ్డి సమీక్ష

-గ్రామస్థాయిలో సమన్వయంతో ప్రచారం నిర్వహించాలి



వేంపల్లె అక్టోబర్ 26 (కదిలించే వార్త):
వేంపల్లె మండలంలో జడ్పీటీసీ ఎన్నికల ప్రచార సరళి, ప్రచార కార్యక్రమాల నిర్వహణపై టీడీపీ మండల ఇన్‌చార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. సోమవారం వేంపల్లెలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఎన్నికల ప్రచార ప్రణాళికపై సమీక్షించారు.ఎన్నికల ప్రచారాన్ని సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని, గ్రామస్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని చర్చించారు. ఆయా గ్రామాల్లో పార్టీ శ్రేణుల భాగస్వామ్యంతో ప్రచారాన్ని విస్తృతం చేయడం, ఎన్నికల వ్యూహాలకు అనుగుణంగా కార్యక్రమాలను చేపట్టడం వంటి అంశాలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో వేంపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు రామ మునిరెడ్డి, వేంపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షుడు నామా వేమ కుమార్, వీరభద్ర, మొహమ్మద్, రాజా నాయక్, దక్క రమేష్ తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

18వ వార్డులో కూటమి అభ్యర్థి జుటూరు వెంకటేష్‌కు మద్దతుగా ఛాయాదేవి విస్తృత ప్రచారం!

కదిలించే వార్త, ధర్మవరం, అక్టోబర్ 26:
ధర్మవరం పట్టణంలోని 18వ వార్డులో కూటమి కౌన్సిలర్ అభ్యర్థి జుటూరు వెంకటేష్‌కు మద్దతుగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి సతీమణి ఛాయాదేవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలను కలిసి కూటమి అభ్యర్థి జుటూరు వెంకటేష్‌కు మద్దతు తెలపాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేసి, జుటూరు వెంకటేష్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఛాయాదేవి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వార్డులో కూటమి అభ్యర్థి తరఫున ఆమె నిర్వహించిన ప్రచారం ఎన్నికల సందడిని మరింత పెంచింది.





పులివెందుల యువ క్రీడాకారులు ప్రతిభతో అద్భుత సత్తా



-జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ క్రికెట్ జట్లకు ఎంపికైన పులివెందుల ఆణిముత్యాలు
-ఒకే అకాడమీ- ఒకే కోచ్ -ముగ్గురు విజేతలు!
-ముగ్గురు యువ కిరణాల అద్భుత విజయాలపై హర్షం వ్యక్తం
-ఓభవిష్యత్తులో వీరు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి
పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 26

కడపలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి క్రికెట్ జట్టు ఎంపికల్లో పులివెందుల ప్రాంతానికి చెందిన ముగ్గురు యువ క్రీడాకారులు తమ అద్భుత ప్రతిభతో సత్తా చాటారు. రాయలసీమ క్రికెట్ అకాడమీలో, ప్రముఖ క్రికెట్ కోచ్ నిత్యానంద రెడ్డి మార్గదర్శకత్వంలో క్రమం తప్పకుండా కఠిన శిక్షణ పొందుతున్న ఈ ముగ్గురు కుర్రాళ్లు జిల్లా జట్లకు ఎంపికై ప్రాంత కీర్తిని చాటారు.

-1.అండర్-17జట్టుకు బూచిపల్లి మహేంద్ర (ఫాస్ట్ బౌలర్):
పులివెందుల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బూచిపల్లి రఘునాథ్, వెంకటేశ్వరిల కుమారుడైన మహేంద్ర, తన నిలకడైన వేగంతో అండర్-17 జట్టులో ఫాస్ట్ బౌలర్‌గా స్థానం సంపాదించుకున్నాడు. భవిష్యత్తులో దేశం తరఫున ఆడటమే తన



ఏకైక లక్ష్యమని మహేంద్ర ధీమాగా చెబుతున్నాడు.

-2.అండర్-14జట్టుకు వేల్పుల కుశాల్ యాదవ్ (ఫాస్ట్ బౌలర్):
పులివెందుల పట్టణానికి చెందిన వేల్పుల గంగాధర్ యాదవ్, లక్ష్మి యాదవ్ ల కుమారుడైన కుశాల్ యాదవ్, అండర్-14 జట్టుకు ఫాస్ట్ బౌలర్‌గా ఎంపికయ్యాడు. పదునైన బౌలింగ్‌తో ఆకట్టుకున్న కుశాల్ సైతం, భవిష్యత్తులో టీమిండియాకు ప్రాతినిధ్యం వహించడమే తన కల అని చాటిచెప్పాడు.

-3.అండర్-14జట్టుకు ముడిమేల సుధీపు రెడ్డి (బ్యాట్స్‌మెన్):
పెద్దముడియం మండలం ఉలవపల్లి గ్రామానికి చెందిన ముడిమేల సుభాష్ రెడ్డి, వెంకటేశ్వరిల కుమారుడైన సుదీపు రెడ్డి, అండర్-14 జట్టులో బ్యాట్స్‌మెన్‌గా తన స్థానాన్ని ఖరారు చేసుకున్నాడు. చక్కని బ్యాటింగ్ నైపుణ్యాలు కలిగిన సుదీపు రెడ్డి, భవిష్యత్తులో ఐపీఎల్ ఆడటమే తన అంతిమ లక్ష్యమని ప్రకటించాడు. ఈ ముగ్గురు యువ కిరణాల అద్భుత విజయాలపై వారి తల్లిదండ్రులు, కొత్తపల్లి, ఉలవపల్లి గ్రామ ప్రజలతో పాటు పులివెందుల పట్టణ,క్రీడాభిమానులు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో వీరు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నారు.

మాజీ సర్పంచ్ రామలింగయ్యకు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నివాళులు

-కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్పు



వేంపల్లె అక్టోబర్ 26 (కదిలించే వార్త):
వేంపల్లె మాజీ సర్పంచ్ రాయవరం రామలింగయ్య మృతి వట్ల కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం రామలింగయ్య భౌతికకాయాన్ని సందర్శించిన ఎంపీ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం రామలింగయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ వారిని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె మాజీ జడ్పీటీసీ సభ్యుడు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాచినేని వేణు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లె మండలంలో నాలుగు నామినేషన్ల ఉపసంహరణ

-వైఎస్సార్‌సీపీ, టీడీపీ నుంచి చెరో ఇద్దరు అభ్యర్థులు వెనక్కి

వేంపల్లె అక్టోబర్ 26(కదిలించే వార్త):

వేంపల్లె మండలంలో ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియలో సోమవారం నాలుగు నామినేషన్ల ఉవసంహరణకు గురయ్యాయి. వీరిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు, తెలుగుదేశం పార్టీకి చెందిన ఇద్దరు అభ్యర్థులు ఉన్నారు. వేంపల్లె-5 ఎంపీటీసీ స్థానం నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వల్లెపు నీలావతి, ముత్తుకూరు ఎంపీటీసీ స్థానం నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి చప్పిడి రోజా, టీడీపీ అభ్యర్థి రామిరెడ్డి సంజీవమ్మ, అలవలపాడు ఎంపీటీసీ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థి లింగాల నిర్మల జ్యోతి తమ నామినేషన్లను ఉవసంహరించుకున్నారు.మండలంలోని ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణతో ఎన్నికల పోటీ సమీకరణాల్లో మార్పులు చోటుచేసుకున్నాయి. ఉపసంహరణ ప్రక్రియ ముగియడంతో ఆయా స్థానాల్లో తుది బరిలో నిలిచిన అభ్యర్థుల సంఖ్యపై స్పష్టత రానుంది.

రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ గారికి

ఘనస్వాగతం పలికిన తుడా ఛైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి



తిరుపతి రూరల్ కదిలించే వార్త 26 అక్టోబర్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ మంత్రివర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ గారు తిరుపతి పర్యటన నిమిత్తం రేణిగుంట విమానాశ్రయంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి ఆయనకు ఘనస్వాగతం పలికారు.

నేడుపులివెందులలో వైఎస్ జగన్ రెండు రోజుల పర్యటన

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 26



వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అక్టోబరు 27, 28 తేదీల్లో (మంగళ, బుధవారాలు) పులివెందులలో వర్యటించనున్నారు. కడప జిల్లా వర్యటనలో భాగంగా ఆయన మంగళవారం పులివెందులకు చేరుకుంటారు. (మంగళవారం) ఉదయం 10:30 గంటల నుంచి పులివెందులలోని భాకరాపురం క్యాంపు కార్యాలయంలో వైఎస్ జగన్ అందుబాటులో ఉంటారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలను స్వయంగా కలిసి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని వినతులను స్వీకరిస్తారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల పరిణామాలు, వరుస ఏకగ్రీవాల నేపథ్యంలో నియోజకవర్గ స్థాయి ముఖ్యాంశాలపై పార్టీ శ్రేణులతో ఆయన కీలక చర్చలు జరపనున్నారు. రెండు రోజుల వర్యటన ముగించుకున్న అనంతరం ఆయన తిరిగి తాడేపల్లికి బయలుదేరుతారు.

జడ్పిటిసి అభ్యర్థి సరళా దేవి గెలుపే లక్ష్యంగా ఇంటింటా ప్రచారం....

-టీడీపీ విజయమే లక్ష్యంగా టిడిపి నేతలు



లింగాల కదిలించే వార్త అక్టోబర్ 26

పులివెందుల నియోజకవర్గంలో టీడీపీ విజయాల పరంపరను కొనసాగించడమే లక్ష్యంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.మంగళవారం లింగాల మండల జడ్పీటీసీ అభ్యర్థి ఎమ్మనూరు సరళాదేవి ని గెలిపించాలని కోరుతు తుంగభద్ర హై లేవల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగి రెడ్డి లింగాల మండలంలోని అక్కులగారి పల్లి, తెరణం పల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ప్రజలను నేరుగా కలుసుకుంటూ, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, టీడీపీ అభ్యర్థికి ఎందుకు మద్దతు ఇవ్వాలో తెలియజేశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, స్థానిక వరిస్థితులపై ఆరా తీస్తూ ప్రజలతో మమేకమయ్యారు.వులివెందుల నియోజకవర్గంలో టీడీపీకి పెరుగుతున్న ప్రజాదరణను తమకు అనుకూలంగా మలుచుకుంటూ, రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ముందుకు సాగుతున్నాయి. సరళాదేవి విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు పిలుపునిస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో లింగాల మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ధర్మవరంలో పోలీసుల మొబైల్ ర్యాలీ



-కదిలించే వార్త, ధర్మవరం: అక్టోబర్ 26

జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ జగన్నాథ్ రాజు పర్యవేక్షణలో మున్సిపల్ ఎన్నికల నేవథ్యంలో ధర్మవరం పట్టణంలో పోలీసులు మొబైల్ ర్యాలీ నిర్వహించారు. ధర్మవరం వన్‌టౌన్, టూటౌన్ సీఐలు రెడ్డప్ప, జయనాయక్ పోలీసు సిబ్బందితో కలిసి ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు రాజకీయ పార్టీల నాయకులు, ఎన్నికల అభ్యర్థులు, ప్రజలకు పలు సూచనలు చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళితో పాటు సెక్షన్ 144, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవిస్తూ, ఎన్నికల నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సీఐలు సూచించారు. ఎన్నికల కమిషన్ లేదా సంబంధిత అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. సెక్షన్ 144, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ నిబంధనలను ఉల్లంఘిస్తూ గుంపులుగా గుమిగూడరాదని హెచ్చరించారు. ఓటర్లను బెదిరించడం, భయభ్రాంతులకు గురిచేయడం, ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించడం, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు, వ్యాఖ్యలు చేయడం వంటి చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎవరైనా గొడవలు, అల్లర్లు సృష్టించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా ఉపేక్షించబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని సీఐలు కోరారు.

పట్టణ అభివృద్ధితోపాటు-ప్రజలకు అండగా ఉంటాం

-ఇంటింటా ప్రచారంలో వైయస్ ప్రమీలమ్మ, వైయస్ శిల్పా రెడ్డి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 26





పులివెందుల మున్సిపాలిటీ అభివృద్ధితోపాటు, ప్రజలకు అండగా ఉంటానని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మున్సిపల్ చైర్పర్సన్ అభ్యర్థి వైయస్ ప్రమీలమ్మను కౌన్సిలర్ అభ్యర్థులను, ఆదరించి ఆశీర్వదించాలని వార్డు ప్రజలను కోరుతూ ప్రచార కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టారు, మంగళవారం, వులివెందుల లోని స్థానిక 38వ వార్డులో ప్రచారంలో వైయస్ ప్రమీలమ్మ వైయస్ శిల్పా రెడ్డి మరియు శ్యామల, మరియు వైఎస్ఆర్సిపి శ్రేణులు మహిళా కార్యకర్తలు పాల్గొని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి చైర్మన్ అభ్యర్థులను వార్డ్ కౌన్సిలర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా శిల్పారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి సంక్షేమ వథకాలను ప్రజలకు వివరిస్తూ, పులివెందుల మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలి అంటే ఒక వైసీపీ తోనే సాధ్యమవుతుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుకు వేసి ఆశీర్వదించాలని వార్డు ప్రజల అభ్యర్థించారు, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మహిళా కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని సంక్షేమాన్ని ప్రజల దరి చేరుస్తా-ఒక్క అవకాశం ఇవ్వండి

-అనుభవం ఉన్నప్పటికీ అస్తవ్యస్త విధానాలతో పులివెందుల అభివృద్ధి కుంటుపడింది

-ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి మా లక్ష్యం

-పులివెందుల టిడిపి ఇన్చార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 26



అభివృద్ధిని సంక్షేమాన్ని పేద ప్రజల దరిచేరుస్తామని ఒక అవకాశం ఇచ్చి చూడాలని, దశాబ్ద కాలంగా అధికారం అనుభవించి అస్తవ్యస్త విధానాలతో అనాలోచిత నిర్ణయాలతో అభివృద్ధి కుంటుపడిందని, ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధి చేస్తామని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. పులివెందుల పురపాలక సంస్థ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుండి తనదైన శైలిలో అభ్యర్థుల ఎంపికనుండి నామినేషన్ల ప్రక్రియ వరకు సమగ్ర విధానాలతో అనంతరం కూటమి ప్రభుత్వ హయాంలో అందించిన సంక్షేమాలను ప్రజల వద్దకు చేరి ప్రజలకు వివరిస్తూ అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలో మన ఆలోచన నిర్ణయాలతో అభివృద్ధి పనుల పేరుతో నిధుల వరంపర సాగినప్పటికీ అనుయాయులు దోచుకుని దాచుకున్నారని, రెండున్నర ఏళ్ల ప్రభుత్వ హయాంలో ప్రజలకు చేసిన పనులను వివరిస్తూ వారి ముందుకు వచ్చి ఓటు అడుగుతున్నామని పులివెందుల పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లినందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాబోయే రోజుల్లో పులివెందుల రూపురేఖలు పూర్తిగా మారిపోయేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నామని ప్రజల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ మౌలిక సదుపాయాల కల్పన పట్టణ అభివృద్ధి స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్న హామీతో అన్ని వర్గాల ప్రజల మన్ననలతో పురప్రజల మనసు గెలుచుకునే ప్రయత్నం చేస్తున్నాము, ఏది ఏమైనప్పటికీ పులివెందుల ప్రజలు అనుభవానికి ప్రాధాన్యత ఇస్తారా, లేక అభివృద్ధి నినాదాని అందుకుని కూటమి ప్రభుత్వానికి అవకాశం ఇచ్చేందుకు ప్రజలు ఆలోచిస్తున్నారని, ఎన్నికల ప్రక్రియ పూర్తయి ఫలితాలు వెల్లువ డేంతవరకు ఎదురుచూడాల్సిందేనని పలువురు పేర్కొంటున్నారు.

ఎర్రిపల్లి గ్రామంలో రైతు సదస్సు

పులివెందుల, కదిలించే వార్త అక్టోబర్ 26,




పులివెందుల వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా వథకం కార్యక్రమంలో భాగంగా సోమవారం పులివెందుల మండలంలోని ఎర్రిపల్లి గ్రామంలో రైతు సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పులివెందుల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. సహదేవ రెడ్డి మరియు కడప కృషి విజ్ఞాన కేంద్రం హెడ్ డా. సునీల్ మరియు వ్యవసాయ పరిశోధనా స్థానం హెడ్ డా.శ్రీనివాసచారి హాజరయ్యారు. ఈ సందర్భంగా కడప కృషి విజ్ఞాన కేంద్రానికి చెందిన డా.సునిల్ మరియు శ్రీనివాసచారి గారు రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటల సాగులో నూతన సాంకేతిక పరిజ్ఞానం, ఉద్యాన పంటల సాగు, రైతులకు అందుబాటులో ఉన్న శాస్త్రీయ సలహాలు మరియు వ్యవసాయ సంబంధిత అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు శాస్త్రీయ పద్ధతులను అవలంబించడం ద్వారా పంటల ఉత్పాదకతను పెంచుకోవడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చని నిపుణులు సూచించారు. పంటల ఎంపిక, సమగ్ర పంటల నిర్వహణ, తెగుళ్లు మరియు పురుగుల నివారణ, ఉద్యాన పంటల సాగులో ఆధునిక పద్ధతులపై రైతులకు పలు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు వివిధ రకాల పంట నమూనాలు ,వ్యవసాయ వనిముట్లు ,జీవన ఎరువులు ,సేంద్రియ ఎరువుల గురించి ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డా. లీలావతి అసోసియేట్ ప్రొఫెసర్ , డా. సి. ప్రత్యూష, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా. జి. నారాయణస్వామి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. మహేష్ , డా. మానస పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. చీలాలో భాగంగా నిర్వహించిన ఈ రైతు సదస్సులో పులివెందుల వ్యవసాయ కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థులు మరియు ఎర్రిపల్లి గ్రామ రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. రైతులు తమ వ్యవసాయ సమస్యలను నివృణులతో చర్చించి, వాటికి తగిన శాస్త్రీయ వరిష్కారాలను తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు వ్యవసాయ శాస్త్ర విజ్ఞానాన్ని చేరువ చేయడంతో పాటు, రైతుల సమస్యలను తెలుసుకుని వాటికి శాస్త్రీయ వరిష్కారాలను అందించడంలో కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని కళాశాల అధ్యాపకులు పేర్కొన్నారు.



తొండవాడ ముక్కోటి క్షేత్రంలో వైభవంగా స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో సాగిన రుద్రపాదాల ముక్కోటి ఉత్సవాలు

తిరుపతి రూరల్ కదిలించే వార్త 26 అక్టోబర్



తిరుపతి రూరల్ తొండవాడ ఆధ్యాత్మికత, భక్తిభావాల సుగంధంతో చంద్రగిరి మండలం తొండవాడ పుణ్యక్షేత్రం పులకించిపోయింది. శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి దివ్యక్షేత్ర సమీపంలో, త్రివేణి సంగమ తీరాన వెలసిన శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో రుద్రపాదాల ముక్కోటి ఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిప్రపత్తులతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ అగస్త్యేశ్వర స్వామివారికి, శ్రీ ఆనందవల్లి అమ్మవారికి శాస్త్రోక్తంగా కల్యాణోత్సవాన్ని ఆలయ ధర్మకర్త మొగిలి ఇందుమౌళి రెడ్డి ఘనంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జరిగిన దివ్య కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్వామి, అమ్మవార్ల దివ్య మంగళ స్వరూపాలను దర్శించుకున్న భక్తులు శివనామస్మరణలో మునిగిపోయారు. ఆలయ ప్రాంగణమంతా భక్తిపారవశ్యంతో మారోగింది. ముక్కోటి ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ధర్మకర్త మొగిలి ఇందుమౌళి రెడ్డి అవసరమైన ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించారు. భక్తుల సౌకర్యార్థం చేపట్టిన ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్న ఆలయ ధర్మకర్త మొగిలి ఇందుమౌళి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. భక్తి, ఆధ్యాత్మికత, సంప్రదాయాల సమ్మేళనంగా తొండవాడ శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న రుద్రపాదాల ముక్కోటి ఉత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని పంచుతున్నాయి.

తిరుపతిని ప్రపంచ పటంలో నిలపడమే నా లక్ష్యం కూటమి మేయర్ అభ్యర్థి జేబీ శ్రీనివాస్

తిరుపతి రూరల్ కదిలించే వార్త 26 అక్టోబర్

తిరుపతిలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా కూటమి తరపున పోటీ చేస్తున్న జేబీ శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. నగరంలోని 3,4,5,7,17, 16, 22 వార్డుల్లో మేయర్ అభ్యర్థి తో పాటు తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, బయోడైవర్సిటీ బోర్డ్ ఛైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే మోహన్, టీడీపీ నాయకుడు మాల్యాద్రితో కలిసి విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా జేబీ శ్రీనివాస్ మాట్లాడుతూ తిరుపతికి కావాల్సిన సౌకర్యాల కల్పనకు శక్తివంచన కృషి చేస్తాను. తిరుపతి పవిత్రతను కాపాడేందుకు కూటమి ప్రభుత్వం తో అభివృద్ధి పథం లో తీసుకెళ్తాను. తిరుపతికి ఒక మంచి భవిష్యత్తు ఇవ్వాలని.. నేను తిరుపతి బిడ్డను. ఈ





గడ్డలోనే పుట్టా, ఇక్కడే బతుకుతున్నా, తిరుపతి సమస్యలు నాకు తెలుసు, పరిష్కారాలు కూడా నాకు తెలుసు. అన్నింటిని పరిష్కారం చేసేందుకు కృషి చేస్తాను, తిరుపతి నుంచి ప్రపంచ పటంలో నిలబెడుతానని హామీ ఇచ్చారు. అభివృద్ధి కావాలంటే కూటమితోనే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో ఆయా డివిజన్లలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు రామిరెడ్డిపల్లి విద్యార్థిని ఎంపిక

-అండర్-17 ట్రిపుల్ జంప్‌లో యజ్ఞేశ్వరి ప్రతిభ.. రూ.3 వేల నగదు ప్రోత్సాహకం

వేంపల్లె, అక్టోబర్ 26 (కదిలించే వార్త):

ఎస్‌జీఎఫ్ అథ్లెటిక్స్ జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన రామిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ఎ. యజ్ఞేశ్వరి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైంది. ఈ నెల 24న నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో అండర్-17 ట్రిపుల్ జంప్ విభాగంలో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంజీవరెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణిస్తున్నారని, తగిన ప్రోత్సాహం అందిస్తే ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అవకాశాలు మెరుగవడతాయని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన యజ్ఞేశ్వరిని సోమవారం పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థినిని ప్రోత్సహించేందుకు పాఠశాల తరపున రూ.2,000, ఆంగ్ల ఉపాధ్యాయుడు లక్ష్మీనారాయణరెడ్డి



రూ.1,000 నగదు బహుమతిగా అందజేశారు. మొత్తం రూ.3,000 నగదు ప్రోత్సాహకాన్ని అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ రసూల్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని యజ్ఞేశ్వరికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థి గెలుపునకు సమష్టిగా కృషి చేయాలి

-గ్రామాల్లో 25 నుంచి 30 మందితో ప్రచార బృందాలు ఏర్పాటు

చేసుకోవాలి: మహమ్మద్ షబ్బీర్

వేంపల్లె అక్టోబర్ 26 (కదిలించే వార్త):

వేంపల్లె మండలంలో టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ పిలుపునిచ్చారు. ఎన్నికలకు ఆరు రోజుల సమయం మాత్రమే ఉండటంతో గ్రామాల్లో ప్రచారాన్ని ముమ్మరం చేయాలని సూచించారు.ఎన్నికల ప్రచార సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సమయం తక్కువగా ఉండటంతో ప్రతి గ్రామానికి స్వయంగా వెళ్లి అందరినీ కలవడం కష్టమవుతోందన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల బాధ్యతలు కూడా ఉన్నందున అన్ని గ్రామాలపై ఒకేసారి దృష్టి సారించడం సాధ్యం కావడం లేదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాలకు ప్రత్యేక బాధ్యులను నియమించి, వారి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు.ప్రతి గ్రామంలో కనీసం 25 నుంచి 30 మంది కార్యకర్తలతో ప్రచార బృందాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒకరిద్దరు నాయకులపైనే ఆధారపడకుండా అందరూ కలిసికట్టుగా ఇంటింటికీ వెళ్లి టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేయాలని కోరారు. తనపై ప్రజలకు ఉన్న సానుభూతితో పాటు నాయకులు, కార్యకర్తలందరి సహకారం లభిస్తే ఎన్నికల్లో విజయం సాధించడం సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

-గ్రామాల వారీగా ప్రచార బాధ్యతలు

అలవాలపాడు, రామిరెడ్డిపల్లె, ముత్యాలపూరు, నాగూరు, అయ్యవారిపల్లె, పాములూరు, అమ్మగారిపల్లె గ్రామాలు, పరిసర ప్రాంతాల్లో ప్రచార సమన్వయ బాధ్యతలను బాల్ సామిరెడ్డి, జనార్దన్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, ఫకీరా రెడ్డి, గణపతి, కృష్ణారెడ్డి, అంకిరెడ్డి, పాపిరెడ్డి, రమణారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, మాబ్బాషా, ప్రకాష్, చంద్ర, రామగిరిరెడ్డి, శివ, ఈశ్వరరెడ్డిలకు అప్పగించినట్లు మహమ్మద్ షబ్బీర్ తెలిపారు. గిద్దంగిపల్లె ప్రాంతంలో ప్రచార సమన్వయ బాధ్యతలను సుధాకర్‌కు అప్పగించినట్లు పేర్కొన్నారు.గ్రామాల వారీగా నియమించిన బాధ్యులు స్థానిక



నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు. ప్రతి ఇంటికీ వెళ్లి పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మండల కన్వీనర్ రామునిరెడ్డి, స్టేట్ హౌసింగ్ డైరెక్టర్ జగన్నాథ్‌రెడ్డి, బాలస్వామిరెడ్డి, టీడీపీ నాయకుడు దేవర్ల చంద్రశేఖర్‌రెడ్డితో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుమలలో వైభవంగా పౌర్ణమి గరుడసేవ వాహన సేవలో పాల్గొన్న భారత ఉపరాష్ట్రపతి



తిరుమల కదిలించే వార్త 26 అక్టోబర్

తిరుమలలో సోమవారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించిన పౌర్ణమి గరుడసేవలో భారత ఉపరాష్ట్రపతి గౌ॥ సీ.పీ.రాధాకృష్ణన్ పాల్గొన్నారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు సర్వాలంకార భూషితుడైన శ్రీ మలయప్ప స్వామివారు గరుడునిపై ఆలయ మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. గరుడ వాహనం -- సర్వపాప ప్రాయశ్చిత్తం పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజెబుతారు. అంతేగాక జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజెబుతున్నాడు. రాత్రి 7 నుండి 9



గంటల వరకు సర్వాలంకార భూషితుడైన శ్రీ మలయప్ప స్వామివారు గరుడునిపై ఆలయ మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. గరుడ వాహనం సర్వపాప ప్రాయశ్చిత్తం పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజెబుతారు. అంతేగాక జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజెబుతున్నాడు. ఈ వాహన సేవలో జీయర్ స్వాములు, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, సి వి ఎస్ ఓ మురళీకృష్ణ పాల్గొన్నారు. పౌర్ణమి గరుడ సేవలో పాల్గొన్న ఇతర ప్రముఖులలో జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి శ్రీ అనగాని సత్య



ప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడు, పలువురు బోర్డు సభ్యులు, ఇతర ఆలయ అధికారులు పలువురు బోర్డు సభ్యులు, ఇతర ఆలయ అధికారులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజలు గమనిస్తున్నారు



-జగ్గంపేటలో వైఎస్ఆర్సీపీ భారీ ర్యాలీ

-ఇంటింటి ప్రచారం

జగ్గంపేట,అక్టోబర్ 26 (కదిలించే వార్త):

కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం జగ్గంపేట – గోకవరం రోడ్డులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థి రావుల గణేష్ రాజా ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి, ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సీపీ యువజన నాయకులు, మాజీ మంత్రి, వైఎస్ఆర్సీపీ ఇంచార్జ్ తోట నరసింహం తనయుడు తోట రాంజి ముఖ్య అతిథిగా విచ్చేశారు. కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా తోట రాంజి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిందని తీవ్రంగా విమర్శించారు. ప్రజలు ఆ ప్రభుత్వ మోసాలను గమనిస్తున్నారని, తగిన బుద్ధి చెప్పే రోజులు వచ్చాయని స్పష్టం చేశారు. ప్రజలు తమ అమూల్యమైన ఓటును ఏ పార్టీ అయితే తమ కోసం పనిచేస్తుందని నమ్ముతున్నారో ఆ పార్టీకే వేయాలని కోరారు. జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న రావుల గణేష్ రాజాను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎవరూ భయపడాల్సిన పనిలేదు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓమ్ని రఘురాం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓమ్ని రఘురాం మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను ప్రజలు చూస్తూనే ఉన్నారని తెలిపారు. జడ్పిటిసి, ఎంపీటీసీ స్థానాలకు క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తున్న అభ్యర్థులందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు.



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను “జగ్గంపేట సైనికులు”గా అభివర్ణించారు. కష్టకాలంలోనూ పార్టీ కోసం నిలబడి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని బలపరిచేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన అభివృద్ధి శూన్యమని మండిపడ్డారు. ఏ అభ్యర్థి కూడా భయపడాల్సిన పనిలేదని, అందరం కలిసి సమర్థవంతమైన నాయకత్వాన్ని సాధించుకుందామని పిలుపునిచ్చారు. ప్రజాక్షేత్రంలో అభ్యర్థి రావుల గణేష్ రాజా ఈ సందర్భంగా జడ్పిటిసి అభ్యర్థి రావుల గణేష్ రాజా ఓటర్లను కలిసి మద్దతు కోరారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, అన్యాయాలపై ఈ ప్రచారం ద్వారా ప్రజలకు వివరించినట్లు ఆయన తెలిపారు.

కూటమి అభ్యర్థులకు మద్దతు నిలిచి గెలిపించండి

-కూటమి గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం..

-మాజీ జెడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి!





పులివెందుల రూరల్ కదిలించే వార్త అక్టోబర్ 26

పులివెందుల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చైర్మన్ అభ్యర్థి తూగుట్ల గీత కుమారి, కూటమి కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ పులివెందుల మాజీ జడ్పీటీసీ మారెడ్డి లతా ,రెడ్డి పులివెందుల మున్సిపాలిటీ లోని 20వ వార్డులో కూటమి కౌన్సిలర్ అభ్యర్థి మునివర్ధన్ యాదవ్ ను మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని, కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు టిడిపి నాయకులు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

40 వార్డులకు నామినేషన్ వేయడమే మా నైతిక విజయం

-బీటెక్ రవి ప్రోత్సాహంతో స్థానిక సంస్థ ఎన్నికలలో విజయం సాధిస్తాం

-తెదేపా నాయకుడు తూగుట్ల మధుసూదన్ రెడ్డి



పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 26



పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జి బీటెక్ రవి ప్రోత్సాహంతో స్థానిక సంస్థల ఎన్నికలలో తెదేపాకు విజయం తథ్యమని, పుర పోరులో 40 వార్డులకు నామినేషన్ వేయడం ద్వారానే మాకు నైతిక విజయం దక్కిందని అదే పని తక్కువ మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణ పరిధిలోని నీయోను పురం తదితర ప్రాంతాలలో వార్డు అభ్యర్థులతో కలిసి పుర పోరులో కౌన్సిలర్ మరియు చైర్మన్ అభ్యర్థులను తమ అమూల్యమైన ఓటు హక్కు ద్వారా గెలిపించి కూటమి ప్రభుత్వ విజయానికి సహకరించాలంటూ ప్రజలను అభ్యర్థించారు ఈ సందర్భంగా రెండు నెలల కూటమి ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజల ముందు ఉంచుతూ రానున్న కాలంలో కూడా పెండింగ్ వనులను పూర్తి చేసి ప్రజల సమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ప్రజలకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు అక్రమ భాష, సుబ్బారెడ్డి, బాబు కిరణ్, ఓబులేసు, రాజా, శేఖర్, విజయ్, మరియు ఇతర పులివెందుల కూటమి ప్రభుత్వ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ను సద్వినియోగం చేసుకోండి.

-కమిషనర్ ఎం. జయకృష్ణ

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 26 అక్టోబర్



తిరుపతి నగర మునిసిపల్ కార్పొరేషన్ సాధారణ ఎన్నికల విధుల్లో పాల్గొనే అర్హులైన అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరంలో ఓటు కలిగి ఉండి వేరే ప్రాంతాల్లో ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరూ ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ నందు విధుల నిర్వహణ కాపీ, ఆధార్ అందించి,పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తును పూర్తి చేసి ఇవ్వాలని తెలిపారు.

శ్రీవారిని దర్శించుకున్న భారత ఉప రాష్ట్రపతి

తిరుమల కదిలించే వార్త 26 అక్టోబర్



తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి భారత ఉప రాష్ట్రపతి శ్రీ సి.పి. రాధాకృష్ణన్ సోమవారం సాయంత్రం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ముందుగా క్షేత్ర సాంప్రదాయాన్ని పాటిస్తూ ఉప రాష్ట్రపతి శ్రీ వరాహ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీవారి ఆలయం పద్దకు ఉప రాష్ట్రపతి చేరుకోగానే టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీకృష్ణలు ఆయనను సాదరంగా ఆహ్వానించగా, అర్చక బృందం ఆలయ మర్యాదలతో ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. తరువాత ఆయన ధ్వజస్తంభానికి నమస్కరించుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. అటు పిమ్మట శ్రీ వకుళామాత, విమాన వేంకటేశ్వరస్వామి, భాష్యకార్ల సన్నిధి, యోగ నరసింహస్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. భారత ఉపరాష్ట్రపతికి టీటీడీ ఈవో, అదనపు ఈవో స్వామి వారి చిత్ర పటాన్ని, తీర్థప్రసాదాలను అందించారు. ఉప రాష్ట్రపతి శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న బేడి ఆంజనేయస్వామి వారిని కూడా అనంతరం దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖుల్లో జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి అనగాని సత్య ప్రసాద్, టిటిడి బోర్డు సభ్యులు రామ్మూర్తి, దివాకర్ రెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, పలువురు రాష్ట్రస్థాయి మరియు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

45 వ వార్డు టిడిపి
కార్పొరేటర్లు జోరుగా ప్రచారం



తిరుపతి రూరల్ కదిలించే వార్త 26 అక్టోబర్

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 45వ వార్డు అభ్యర్థి విజయలక్ష్మి అశోక్ నగర్ లో ప్రచారం నిర్వహించారు బాలాజీ రైల్వే కన్వీనర్ కుప్పాల గిరిధర్ .తెలుగుదేశం సీనియర్ నాయకుడు నెహ్రూ రాజ్. 45 వ వార్డు ప్రతి ఇంటికి పోయి సైకిల్ గుర్తుకే ఓటు ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు టిడిపి నాయకులు మన్యం శ్రీనివాసులు. యువరాజ్. ముని శంకర్ గోవిందు. సురేష్. మోహన్. రమణ.భూషణం. అనిత. విజయలక్ష్మి. అబ్జర్వేషన్ సూరి. లక్ష్మీనారాయణ కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు

గండేపల్లి మండలంలో పలు కుటుంబాలను
పరామర్శించిన జ్యోతుల నవీన్



గండేపల్లి అక్టోబర్ 26 (కదిలించే వార్త):

గండేపల్లి మండలంలో పలు కుటుంబాలను కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు , జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ సోమవారం పరామర్శించారు.మురారి గ్రామానికి చెందిన అడుసుమిల్లి రాజబాబు, తాళ్లూరు గ్రామానికి చెందిన పాలకుర్తి బూరయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను కలిసి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, కందుల చిట్టిబాబు, కోర్పు సాయి తేజ, జాస్తి వసంత్, హోండా శీను బాబు, కొండ్రు అప్పలరాజు, పి వెంకటేశ్వరరావు, అమ్మన్న చౌదరి తదితరులు పాల్గొన్నారు.

యల్లమిల్లిలో టీడీపీ ఇంటింటా ప్రచారం



గండేపల్లి అక్టోబర్ 26 (కదిలించే వార్త):

కాకినాడ జిల్లా గండేపల్లి మండలం యల్లమిల్లి గ్రామంలోని ఎస్సీ పేటలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. టీడీపీ గ్రామ అధ్యక్షుడు సుంకవెల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి అభ్యర్థులకు మద్దతు కోరారు.ఈ సందర్భంగా సుంకవెల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామంలో జరిగిన అభివృద్ధిని చూసి ఎంపీటీసీ అభ్యర్థి పిల్లా సూర్యనారాయణ(దేవుడు)కు ఓటర్లు మద్దతు తెలిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులకు భారీ మెజారిటీ అందించాలని పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో పెనుమర్తి భాస్కర్‌రావు, చీకట్ల నాగరాజు, బోరా ప్రసాద్, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో
రైతులు అప్రమత్తంగా ఉండాలి



-ఏవో నాగం సుధా మాధురి
-ఈ నెల 26 నుంచి 28 వరకు భారీ వర్షాల సూచన
-పంటలను భద్రపరచుకోవాలని రైతులకు ఏవో సూచనలు

కిర్లంపూడి,అక్టోబర్ 26 (కదిలించే వార్త) :

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్ర తుఫానుగా మారే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని కిర్లంపూడి మండల వ్యవసాయ అధికారిణి నాగం సుధా మాధురి సూచించారు. ఈ నెల 26 నుంచి 28వ తేదీ వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కోతకు సిద్ధంగా ఉన్న పంటలను వీలైనంత త్వరగా కోసుకోవాలని, ఇప్పటికే కోసిన పంటను బరకాలతో కప్పి భద్రపరచుకోవాలని సూచించారు. పొలాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా కాలువల ద్వారా నీటిని బయటకు వంపించాలని, బలహీనంగా ఉన్న కాలువ గట్లను పటిష్టం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి నాగం సుధా మాధురి రైతులకు విజ్ఞప్తి చేశారు.

వై.ఎస్ జగన్ పై జ్యోతుల నెహ్రూ తీవ్ర విమర్శలు



జగ్గంపేట,అక్టోబర్ 26 (కదిలించే వార్త):

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజలు తిరస్కరిస్తారనే అభద్రతాభావంతో పులివెందుల ఎమ్మెల్యే జగన్ మతిభ్రమించి తాడేపల్లి ప్యాలెస్ లో దాక్కుని రోజుకో ప్రెస్ మీట్ పెడుతున్నారని జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యుడు , టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు జ్యోతుల నెహ్రూ తీవ్రంగా విమర్శించారు.జగ్గంపేట రావులమ్మ నగర్ లోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులు ప్రజల మధ్యకు వెళ్లి రెండున్నరేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ దూసుకుపోతుంటే, జగన్ ప్రజల మద్దతు కూడగట్టలేక ప్రజాస్వామ్యం ఖూనీ అయిందంటూ డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు.సాక్షాత్తు తన సొంత నియోజకవర్గం పులివెందులలోనే కూటమి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికవుతున్నారని, ఇది జగన్ కు చెంపపెట్టు అని అన్నారు. 2021 స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ ఎలాంటి అరాచకాలు సృష్టించిందో ఒక్కసారి మీడియా క్లిప్పింగ్స్ తెచ్చుకుని చూసుకోవాలని జగన్ కు హితబోధ చేశారు.ఇప్పటికైనా కళ్లు తెరుచుకుని ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడగాలని, కూటమి ప్రభుత్వం తప్పులు చేస్తే వాటిని ప్రజల్లో చెప్పాలని తప్ప తాడేపల్లిలో కూర్చుని అబద్ధపు ప్రెస్ మీట్లు పెడితే ప్రజలు నమ్మే పరిస్థితి లేదని స్పష్టం చేశారు.రాష్ట్రంలో నిత్యావసర ధరల స్థిరీకరణ కోసం ప్రభుత్వం రైతు బజార్లు, ప్రభుత్వ అవుట్ లెట్ల ద్వారా ప్రజలకు తక్కువ ధరకే నిత్యావసర వస్తువులు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోందని జ్యోతుల నెహ్రూ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, గోకవరం మండల టిడిపి అధ్యక్షులు పీల్లా చంటిబాబు, వేములకొండ జోగారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్ నగర్ లో టీడీపీ విస్తృత ప్రచారం



జగ్గంపేట,అక్టోబర్ 26 (కదిలించే వార్త):

స్థానిక శ్రీరామ్ నగర్ లో జగ్గంపేట జడ్పీటీసీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జీను మణిబాబు, జగ్గంపేట-2 ఎంపీటీసీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నేదురి నాగ సత్య వేణి గణేష్ ఎన్నికల ప్రచారం దూకుడుగా సాగింది.ఈ ప్రచార కార్యక్రమంలో కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం వచ్చాకే గ్రామాల్లో అభివృద్ధికి మళ్ళీ వెలుగులు వచ్చాయని, చంద్రబాబు ఆలోచనలు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో యువతకు భరోసా లభించిందన్నారు. గత వైసీపీ పాలనలో జగ్గంపేటను గాలికొదిలేశారని, ఇప్పుడు కూటమితోనే స్థానిక సంస్థల్లో నిజమైన మార్పు సాధ్యమన్నారు.జడ్పీటీసీ అభ్యర్థి జీను మణిబాబు, ఎంపీటీసీ అభ్యర్థి నేదురి నాగ సత్య వేణి గణేష్ ఇద్దరూ విద్యావంతులు, సేవా దృక్పథం ఉన్న నాయకులని, వారిని గెలిపిస్తే జగ్గంపేట అభివృద్ధి రెట్టింపు వేగంతో జరుగుతుందని స్పష్టం చేశారు. శ్రీరామ్ నగర్ లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యల పరిష్కారానికి తమదే బాధ్యత అని హామీ ఇచ్చారు.రాబోయే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి బలపరిచిన అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రచారంలో పాండ్రంగి రాంబాబు దేవరపల్లి మూర్తి, ఎస్ఏ గఫూర్, మీసాల చిన్నబాబు, రాయి సాయి, మారిశెట్టి రాధా, పీల మహేష్, తోలేటి సూర్యనారాయణ, సాంబత్తుల చంద్రశేఖర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



జగ్గంపేటలో సరికొత్తగా 'సముద్ర క్రియేటివ్స్' ప్రారంభం







-ప్రింటింగ్ నుంచి కార్పొరేట్ గిఫ్టింగ్ వరకు.. అన్ని సేవలు ఒకే చోట!

జగ్గంపేట అక్టోబర్ 26 (కదిలించే వార్త) :

కాకినాడ జిల్లా జగ్గంపేటలో ప్రింటింగ్, బ్రాండింగ్, కార్పొరేట్ గిఫ్టింగ్ రంగాల్లో సమగ్ర సేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన సముద్ర క్రియేటివ్స్ సంస్థను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి తుమ్మలవల్లి రమేష్ హాజరయ్యారు.సముద్ర క్రియేటివ్స్‌లో ఫ్లెక్స్ ప్రింటింగ్, విజిటింగ్ కార్డులు, బ్యానర్లు, పోస్టర్లు, ఐడీ కార్డులు, ఫోటో ప్రింటింగ్‌తో పాటు టీ షర్టులు, మగ్గులు, పెన్నులు, కీచైన్లు, ఫోటో ఫ్రేములు, ట్రోఫీలు, అవార్డులు, మెమెంటోలు, కార్పొరేట్ బహుమతులు తదితర సేవలు అందుబాటులో ఉన్నాయి. వివాహాలు, పుట్టినరోజులు, వార్షికోత్సవాలు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు, వివిధ శుభకార్యాలకు అవసరమైన ప్రింటింగ్, బహుమతుల ఉత్పత్తులను వ్యక్తిగత ఆర్డర్లతో పాటు పెద్ద మొత్తంలో కూడా అందించనున్నారు.ప్రింటింగ్ నుంచి బ్రాండింగ్, వ్యక్తిగత బహుమతుల వరకు అన్ని సేవలను ఒకే చోట అందుబాటులోకి తీసుకురావడం ద్వారా జగ్గంపేటతో పాటు వరినర ప్రాంతాల ప్రజలకు సౌకర్యవంతమైన సేవలు అందనున్నాయి. ఈ సంస్థ గోకవరం రోడ్డు, సాయిబాబా గుడి వక్కన ఏర్పాటు చేశారు. స్థానిక ప్రజలు, వ్యాపారులు, విద్యాసంస్థల నిర్వాహకులు ఈ సేవలను వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమంలో గండేపల్లి మాజీ వైసీపీ ఎంపీపీ చల్లగళ్ల దొరబాబు, ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం,మునిరెడ్డి నాగేశ్వరరావు,కందుల చిట్టిబాబు,పాలచర్ల నాగేంద్రచౌదరి, జుత్తుక నాగేశ్వరరావు, మీడియా మిత్రులు, సముద్రా క్రియేటివ్స్ సిబ్బంది, వలువురు వ్యాపారస్తులు, అధికసంఖ్యలో ప్రజలు పాల్గొనడం జరిగింది.

ఆర్ణబ్ తుపాను: రేపు, ఎల్లుండి అతి భారీ వర్షాలు.. గంట గంటకూ పరిస్థితి సమీక్షిస్తోన్న చంద్రబాబు

-బంగాళాఖాతంలో 'అర్ణబ్' తుపాను
-యానాం వద్ద ఈ నెల 28న తీరం దాటనున్న తుపాను
-కోస్తాంధ్రలోని 11 జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలకు అవకాశం
-ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టిన ప్రభుత్వం
-లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు

అక్టోబర్ 26 (కదిలించే వార్త) :

బంగాళాఖాతంలో ఏర్పడిన 'అర్ణబ్' తుపాను నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గంట గంటకూ పరిస్థితిని సమీక్షిస్తూ, రాష్ట్ర యంత్రాంగాన్ని సర్వసన్నద్ధం చేస్తున్నారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా నివారించడమే లక్ష్యంగా ఆయన తన క్యాంపు కార్యాలయం నుంచి ఉన్నతాధికారులు, ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో వర్చువల్‌గా సమీక్షలు నిర్వహిస్తున్నారు. తుపాను గమనాన్ని, ప్రభుత్వ చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ కీలక ఆదేశాలు జారీ చేస్తున్నారు. భారత వాతావరణ విభాగం హెచ్చరికల ప్రకారం, అర్ణబ్ తుపాను రేపటికల్లా తీవ్ర తుపానుగా బలపడి రాష్ట్రంపై ప్రభావం చూపనుంది. ఈ నెల 28వ తేదీన బావట్ల-విశాఖ మధ్య యానాం వద్ద ఇది తీరాన్ని దాటే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. తుపాను ప్రభావంతో రేపు మధ్యాహ్నం నుంచి ఉత్తర కోస్తాంధ్ర, కోనసీమ, ఉభయ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పలనాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఈ నెల 28, 29 తేదీల్లో కొన్ని చోట్ల అత్యంత భారీ వర్షాలు కూడా నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. తీరం వెంబడి బలమైన ఈదురు గాలులు వీస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రం తీసుకుంటున్న చర్యలను కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజల తరలింపు, సహాయక చర్యలు తుఫాన్ నేపథ్యంలో ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు (షెల్టర్లకు) తరలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, దివ్యాంగులు, బాలింతలు, చిన్నారులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని నిర్దేశించారు. రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన 4,711 మంది గర్భిణీలను సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలకు తరలించే ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు సీఎంకు వివరించారు. ప్రభావిత జిల్లాల్లో వైద్య బృందాలను, అంబులెన్సులను సిద్ధంగా ఉంచాలని సూచించారు. సహాయక చర్యల కోసం రాష్ట్రంలో 7 ఎన్డీఆర్ఎఫ్, 8 ఎస్డీఆర్ఎఫ్ బృందాలను 11 జిల్లాల్లో మోహరించాలని, అదనపు బలగాలను ఎన్టీఆర్, విశాఖపట్నం జిల్లాల్లో రిజర్వ్‌లో ఉంచాలని ఆదేశించారు. మెరైన్ పోలీసులు, నౌకాదళం, కోస్ట్‌గార్డ్ సేవలను కూడా వినియోగించుకోవాలని దిశానిర్దేశం చేశారు. వ్యవసాయం, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి తుపాను వల్ల పంట నష్టం జరగకుండా చూడాలని, ఇప్పటికే కోత కోసిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించేలా రైతులకు సహకరించాలని వ్యవసాయ శాఖకు సీఎం సూచించారు. రాష్ట్రంలో సుమారు 1.82 లక్షల హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే తక్షణమే పునరుద్ధరించేందుకు సిబ్బందిని, సామగ్రిని సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు నిత్యావసరాలు, రేషన్ సరకులు అందుబాటులో ఉంచాలన్నారు. తుపాను గమనాన్ని బట్టి ప్రతి నాలుగు గంటలకూ ప్రజలకు హెచ్చరికలతో కూడిన బులెటిన్ జారీ చేయాలని సీఎం ఆదేశించారు. గత తుపానుల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని మరింత పకడ్బందీగా వ్యవహరించాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో వదంతులు వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. తుపాను తీవ్రతను బట్టి ప్రభావిత ప్రాంతాల్లోని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించే అధికారాన్ని కలెక్టర్లకు అప్పగించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, మంత్రి నిమ్మల రామానాయుడు, ఆర్టీజీఎస్, విపత్తు నిర్వహణ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



ధర్మవరం అభివృద్ధి కోసం ఎన్డీఏ కూటమి కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించండి

-రాజకీయ స్వంట్లకు స్వస్తి పలకండి.. ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ఓటేయండి
-మంత్రి సత్యకుమార్ యాదవ్ అభివృద్ధి పాలనకు, బిజేపీ అభ్యర్థులకు ప్రజలు మద్దతివ్వాలి
-కేతిరెడ్డి రాజకీయ స్వంట్లకు ధర్మవరం ప్రజలు మోసపోవద్దు
-ఆరోపణలు చేయడం కాదు.. ఆధారాలతో చర్చకు రావాలి
-ధర్మవరం అభివృద్ధిని అడ్డుకోవడం ఎవరి వల్లా సాధ్యం కాదు
-పోలీసు అధికారులపై ఆరోపణలు చేస్తే ఆధారాలు చూపించాలి
-ఆరోపణలు చేసి వెనక్కి తగ్గడం బాధ్యతాయుత రాజకీయమా?
-రాజకీయ ప్రయోజనాల కోసం పోలీసు వ్యవస్థను వివాదాల్లోకి లాగొద్దు
-కేతిరెడ్డి.. ముందు మీ గత పాలనకు సమాధానం చెప్పండి
-కేతిరెడ్డి.. గత ఐదేళ్ల పాలనపై చర్చకు సిద్ధమా?
-గతంలో ఏం చేశారు? ఇప్పుడు ఏం చేస్తున్నారు? ప్రజలే నిర్ణయిస్తారు
-రాజకీయ సవాళ్లకు సమాధానం ప్రజల ఓటే
-కేతిరెడ్డి రాజకీయాలకు ప్రజలే తగిన సమాధానం చెబుతారు
- బీజేపీ నాయకుల....



ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబరు 26:--

ధర్మవరం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్డీఏ కూటమిలో భాగంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తరపున పోటీ చేస్తున్న 11 మంది కౌన్సిలర్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నట్లు బీజేపీ ధర్మవరం పట్టణ అధ్యక్షుడు, ధర్మవరం రూరల్ మండల అధ్యక్షుడు తెలిపారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యాశాఖ మంత్రి, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ గారి ఆదేశాలతో పాటు ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలైన తెలుగుదేశం, జనసేన నాయకత్వం సూచనల మేరకు సోమవారం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి రాజకీయ వైఖరిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

-ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం సరికాదు...

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ధర్మవరంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా బలహీనపడుతున్న పరిస్థితిని తట్టుకోలేక కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ రాజకీయ స్వంట్లకు పాల్పడుతున్నారని బీజేపీ నాయకులు విమర్శించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల నాయకులు, కార్యకర్తలకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారని, ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలను ఓట్లు అభ్యర్థించాలని, ఎక్కడా దౌర్జన్యాలకు పాల్పడకూడదని సూచించారని తెలిపారు. అలాంటి సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా రాజకీయ వాతావరణాన్ని రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయడం అనైతికమని మండిపడ్డారు.

-సీఐపై ఆరోపణలు చేస్తే ఆధారాలు చూపించాలి...

బత్తలపల్లిలో ఇటీవల జరిగిన సంఘటన నేపథ్యంలో ధర్మవరం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్‌పై కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి చేసిన ఆరోపణలను బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల నామినేషన్ల విషయంలో పోలీసు అధికారి లంచం తీసుకున్నారంటూ ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణకు, సమస్యాత్మక గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితులు అదుపులో ఉండేందుకు సీఐ ప్రభాకర్ పనిచేస్తున్నారని తెలిపారు. ఒక బాధ్యతాయుతమైన పోలీసు అధికారిపై ఆరోపణలు చేసినప్పుడు వాటికి తగిన ఆధారాలు చూపించాల్సిన బాధ్యత ఆరోపణలు చేసిన వ్యక్తిపైనే ఉంటుందని స్పష్టం చేశారు. ఆరోపణలను నిరూపించాలని, లేదంటే చట్టపరమైన చర్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని సీఐ నవాల్ విసిరిన నేపథ్యంలో, కేతిరెడ్డి తన అధికారిక ఫేస్‌బుక్ ఖాతాలో ఉంచిన వీడియోను తొలగించారని వారు ఆరోపించారు. ఈ వరిణామాలపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

-కదిరి గేట్ ఫ్లైఓవర్ ఘనత చెప్పుకునే ముందు నిర్వాసితులకు ఏం చేశారో చెప్పాలి...

కదిరి గేట్ ఫ్లైఓవర్ విషయంలో గతంలో తామే అభివృద్ధి చేశామని చెప్పుకునే కేతిరెడ్డి, ఆ ప్రాజెక్టు కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్న కుటుంబాలకు న్యాయం చేయడంలో ఎందుకు విఫలమయ్యారో సమాధానం చెప్పాలని బీజేపీ నాయకులు ప్రశ్నించారు. కేతిరెడ్డి హయాంలో ఆయనే తీసుకొచ్చిన ఫ్లైఓవర్నీ తాము ఎప్పుడు వ్యతిరేకించలేదని, ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను తాము ఎప్పుడు స్వాగతిస్తామని స్పష్టం చేశారు. అయితే, ప్రాజెక్టు కోసం ఇళ్లను తొలగించే సమయంలో బాధితులకు తగిన వరిహారం అందించకుండా వ్యవహరించారని, దీంతో బాధితులు న్యాయం కోసం న్యాయస్థానాలను ఆశ్రయించాల్సి వచ్చిందని విమర్శించారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధర్మవరం ఎమ్మెల్యే, మంత్రి సత్యకుమార్ యాదవ్ బాధితుల వరిహారం విషయంలో చొరవ తీసుకుని అదనంగా సుమారు రూ.12 కోట్ల మేర వరిహారం అందేలా కృషి చేశారని తెలిపారు. ప్రస్తుతం ఫ్లైఓవర్ వనులు వేగంగా కొనసాగుతున్నాయని, వాటిని వూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నదే మంత్రి లక్ష్యమని పేర్కొన్నారు. అభివృద్ధి వనుల విషయంలో రాజకీయ ప్రచారం కంటే బాధితులకు న్యాయం చేయడం, ప్రజలకు ప్రయోజనం చేకూర్చడమే ముఖ్యమని హితవు పలికారు.

-గత ఐదేళ్ల పాలనపై చర్చకు సిద్ధమా?...!!

2019--2024 మధ్య ధర్మవరం నియోజకవర్గంలో గత స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో జరిగిన రాజకీయ వరిణామాలు, ప్రజలు ఎదుర్కొన్న సమస్యలు, కేతిరెడ్డి మూకలు చేసిన దౌర్జన్యాలు వీటిపై కేతిరెడ్డి బహిరంగ చర్చకు రావాలని బీజేపీ నాయకులు సవాల్ విసిరారు. బడుగు, బలహీన వర్గాలు, దళితులు, గిరిజనులు, మైనార్టీలకు గతంలో జరిగిన అన్యాయాలపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత పాలనలో ప్రజలపై ఒత్తిళ్లు, బెదిరింపులు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ, ప్రస్తుతం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. కేతిరెడ్డి తరచూ అవినీతి, అక్రమాల గురించి మాట్లాడుతున్నారని, అయితే గతంలో కేతిరెడ్డి పాలనలో జరిగిన వరిణామాలపై కూడా సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఆయనపై ఉందని వ్యాఖ్యానించారు. ధర్మవరం పట్టణంలో వ్యాపారులు, ప్రముఖులు ఎదుర్కొన్న బెదిరింపులు, రియల్ ఎస్టేట్ వ్యవహారాలు, పేకాట వ్యవహారాలు లాంటి వాటిపైనా బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. ఆరోపణలు చేయడం సులభమని, వాటిని ఆధారాలతో నిరూపించేందుకు సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు.

-శాంతియుత ఎన్నికలే ఎన్డీఏ లక్ష్యం...

ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు కొంతమందిని బైండోవర్ చేయడం, కొన్ని ఆంక్షలు విధించడం వంటి చర్యలు తీసుకున్నారని నాయకులు పేర్కొన్నారు. అలాంటి చర్యలను రాజకీయంగా ఉపయోగించుకుని ప్రజలను రెచ్చగొట్టడం సరికాదన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు సంయమనం పాటిస్తూ, ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటర్లను కలుసుకుని ఓట్లు అభ్యర్థించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టంగా సూచించారని తెలిపారు. కేతిరెడ్డి వైఖరి వల్ల, కేతిరెడ్డి మూకల వైఖరి వల్ల మా కార్యకర్తలు సహనం కోల్పోయే వరిస్థితులు వచ్చినప్పటికీ, నాయకత్వం సూచనల మేరకు క్రమశిక్షణతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. తాడిమర్రి, బత్తలవల్లి ప్రాంతాల్లో చోటుచేసుకున్న సంఘటనల విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని, పోలీసుల వరిధిలోని అంశాలను రాజకీయ రాద్ధాంతం చేయకుండా చట్టపరమైన ప్రక్రియకు సహకరించాలని హితవు పలికారు. గతంలోనూ ఆయా ప్రాంతాలకు చెందిన చంద్రశేఖర్ రెడ్డి, భయపురెడ్డి వ్యక్తులపై కేసులు పెట్టించి ఇబ్బందులకు గురిచేశారని కేతిరెడ్డిపై ఆరోపణలు చేశారు. రాజకీయ అవసరాల కోసం కార్యకర్తలను ఉపయోగించుకుని, అవసరం తీరిన తర్వాత వారినే ఇబ్బందులకు గురిచేసే వైఖరిని విడనాడాలని కేతిరెడ్డికి సూచించారు.

-చేనేత క్లస్టర్‌ను అడ్డుకోవడం ఎవరి వల్లా సాధ్యం కాదు...

ధర్మవరం చేనేత వరిశ్రమ అభివృద్ధికి మంత్రి సత్యకుమార్ యాదవ్ కృషితో సుమారు రూ.40 కోట్లతో చేనేత క్లస్టర్‌కు ఆమోదం లభించిందని బీజేపీ నాయకులు తెలిపారు. గతంలో చేనేత క్లస్టర్ కావాలని డిమాండ్ చేసిన కేతిరెడ్డి, ఆయన మూకలు, ఇప్పుడు అభివృద్ధి కార్యక్రమం కార్యరూపం దాల్చే సమయంలో రాజకీయ కారణాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. చేనేత కార్మికుల ఉపాధి, వరిశ్రమ అభివృద్ధి, పట్టణ ఆర్థిక పురోగతికి ఈ క్లస్టర్ ఎంతో ఉపయోగవడుతుందని పేర్కొన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా చేనేత క్లస్టర్‌ను ముందుకు తీసుకెళ్లి తీరుతామని స్పష్టం చేశారు. అదేవిధంగా ధర్మవరం చెరువు ఇరువైపులా సుమారు 16 కిలోమీటర్ల మేర అభివృద్ధి వనులను రూ.100 కోట్లకు పైగా అంచనా వ్యయంతో చేవట్టే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ధర్మవరాన్ని అభివృద్ధి చెందిన ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలన్నదే మంత్రి సత్యకుమార్ యాదవ్ లక్ష్యమని చెప్పారు.

-కేతిరెడ్డి మాటలు నమ్మి మోసపోవద్దు.. అభివృద్ధికి సహకరించండి...

రాబోయే ఎన్నికల్లో ధర్మవరం రాజకీయ భవిష్యత్తుపై కేతిరెడ్డి చేస్తున్న వ్యాఖ్యలను నమ్మి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మోసపోవద్దని బీజేపీ నాయకులు సూచించారు. రాజకీయ విభేదాలను పక్కనపెట్టి, ధర్మవరం అభివృద్ధి కోసం అందరూ కలిసిరావాలని పిలుపునిచ్చారు. చేనేత క్లస్టర్, చెరువు అభివృద్ధి వంటి కార్యక్రమాలతో పాటు భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు మంత్రి సత్యకుమార్ యాదవ్ కృషి చేస్తున్నారని తెలిపారు. ధర్మవరం మున్సిపల్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి తరపున బీజేపీ, తెలుగుదేశం, జనసేన అభ్యర్థులు పోటీ చేస్తున్న నేపథ్యంలో ప్రజలు అభ్యర్థుల వనితీరు, అభివృద్ధి పట్ల వారి నిబద్ధతను వరిశీలించి ఓటు వేయాలని కోరారు. గత పాలనకు, ప్రస్తుత అభివృద్ధి ప్రయత్నాలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని అన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు వరిటాల శ్రీరామ్, చిలకం మధుసూదన్ రెడ్డి సహకారంతో ధర్మవరాన్ని అభివృద్ధి వథంలో ముందుకు తీసుకెళ్తామని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ తరపున పోటీ చేస్తున్న 11 మంది కౌన్సిలర్ అభ్యర్థులతో పాటు ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ప్రజలు తమ అమూల్యమైన ఓటును వేసి, వేయించి గెలిపించాలని విజ్ఞవ్తి చేశారు. ప్రజాస్వామ్యబద్ధమైన ఎన్నికల ద్వారా ధర్మవరం అభివృద్ధికి బలమైన పునాది వేయాలని పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో జింక చంద్ర, గొట్లూరు చంద్ర, పామిశెట్టి శివశంకర్, తులసి దాస్, జూటూరు వెంకటేష్, సోమ్లా నాయక్, గుండా పుల్లయ్య, జమీర్, పూలకుంట్ల మహేష్, శంకరవస్వామి, తదితరులు పాల్గొన్నారు.

మహర్షి వాల్మీకి స్ఫూర్తితో కూటమి పాలన సాగుతోంది

-వాల్మీకి జయంతి సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి
-అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు
-కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్, మేయర్ అభ్యర్థి అజేష్ బాబు

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 26 :

మహర్షి వాల్మీకి స్ఫూర్తితో కూటమి పాలన సాగుతోందని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వ్రసాద్ తెలిపారు. అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యే దగ్గుపాటి వ్రసాద్, మేయర్ అభ్యర్థి అజేష్ బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నాయకులందరూ వాల్మీకి చిత్రవటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్,ఎమ్మెల్యే దగ్గుపాటి వ్రసాద్ లు మాట్లాడుతూ ధర్మం, సత్యం, న్యాయం, మరియు మానవతా విలువలను తన అద్భుత రచనల ద్వారా వ్రపంచానికి చాటిచెప్పిన మహర్షి వాల్మీకి జీవితం వ్రతి ఒక్కరికీ ఆదర్శవ్రాయమని కొనియాడారు. ఆయన రచించిన రామాయణ మహాకావ్యం ద్వారా మానవాళికి అందించిన జీవన విలువలను తెలియజెప్పారన్నారు. మహర్షి వాల్మీకి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో సమానత్వం, సోదరభావం, మరియు నైతిక విలువలను పెంపొందించేందుకు వ్రతి ఒక్కరూ కృషి చేయాలని నేతలు ఆకాంక్షించారు. వాల్మీకి సామాజిక వర్గానికి చారిత్రాత్మకంగా అత్యధిక వ్రాధాన్యత ఇచ్చి, వారికి అన్ని విధాలా నిజమైన న్యాయం చేసింది తమ వ్రభుత్వమేనని ఘంటావథంగా చెప్పారు. వాల్మీకులను కేవలం ఓటు బ్యాంకుగా చూడకుండా, వారికి రాజకీయంగా, ఆర్థికంగా, మరియు సామాజికంగా అన్ని రంగాల్లోనూ సముచిత స్థానం కల్పిస్తూ, భవిష్యత్తులోనూ వారి ఉన్నతికి తాము నిరంతరం తోడ్పాటు అందిస్తామని నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి



నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, వ్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, టిడిపి నాయకులు బుగ్గయ్య చౌదరి, నంగా తేజస్విని, బిజెపి నాయకులు సంధిరెడ్డి శ్రీనివాసులు, లలిత్ కుమార్ టిడిపి, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన వైసీపీ



-2021ఎన్నికల్లో జరిగిన అక్రమాలు ప్రజాస్వామ్య వ్యవస్థకే మచ్చ..జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 26 :

గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుసరించిన విధానాలు ప్రజాస్వామ్య వ్యవస్థకే మచ్చ తెచ్చాయని అనంతవురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ వూల నాగరాజు విమర్శించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, మాజీ మంత్రి, జిల్లా ఎన్నికల వరిశీలకుడు ఏరాసు వ్రతాప్ రెడ్డి తో కలిసి వత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వూల నాగరాజు మాట్లాడుతూ ఎన్నికల వ్రక్రియలో వ్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యతను విస్మరించి, అధికారాన్ని అడ్డుపెట్టుకుని వ్రతిపక్ష అభ్యర్థులను ఇబ్బందులకు గురిచేయడం, ఏకగ్రీవాల కోసం ఒత్తిళ్లకు పాల్వడటం వంటి వరిణామాలు వ్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.గత స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన గణాంకాలను వరిశీలిస్తే, బలవంతపు నామినేషన్ల ఉవసంహరణలు, నామినేషన్ల వ్రక్రియలో అవకతవకలు, ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలు వంటి అంశాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షవాతంగా జరగాల్సి ఉండగా, ఇలాంటి వరిణామాలు వ్రజాస్వామ్యంపై వ్రజలకు ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఎన్నికల వ్రక్రియలో వ్రతి అభ్యర్థికి సమాన అవకాశాలు కల్పించడం, ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడటం ఎన్నికల వ్యవస్థలో అత్యంత కీలకమని వూల నాగరాజు స్పష్టం చేశారు. వ్రజాస్వామ్యంలో వ్రజల తీర్పే అంతిమమని, ఎన్నికల్లో అక్రమాలకు తావులేకుండా వారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో వ్రజాస్వామ్య విలువలను వరిరక్షించేందుకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, వ్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వనిచేస్తూ, వ్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని వూల నాగరాజు తెలిపారు. ఈ సమావేశంలో ఏపీఐఐసీ డైరెక్టర్ చల్లా లక్ష్మీ వ్రసాద్, ద్వినభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసానాయుడు, మాజీ గ్రంథాల చైర్మన్ గౌస్ మోద్దిన్ పాల్గొన్నారు.

అనంతపురం నగరం 55వ డివిజన్ నందు కూటమినేతల ప్రచారంలో భాగంగా ఈరోజు వ్రముఖ సినీ నటుడు బిజెపి సీనియర్ నేత సాయి కుమార్ గారు వ్రత్యేక ఆకర్షనీయంగా నిలిచారు



కదిలించే వార్త, అక్టోబరు 26:--

ఈరోజు రాఘవేంద్ర స్వామి టెంవుల్ ఫస్ట్ రోడ్ నందు మంత్రి సత్య కుమార్ గారు, సినీ నటుడు, బిజెపి సీనియర్ నేత సాయి కుమార్ గారు, బిజెపి నేతలు, జనసేన అహుద చైర్మన్, వరుణ్ గారు, 55వ డివిజన్ దీజీం కూటమి అభ్యర్థి ఈశ్వర్ వ్రసాద్ గారు, కూటమి నాయకులతో కలిసి స్వామివారికి వ్రత్యేకమైన వూజలు నిర్వహించిన శ్రీమతి తుల్జావూర్ స్వప్న, చైర్ వర్సన్, ఆంధ్రవ్రదేశ్ వీరశైవ లింగాయత్/లింగ బలిజ వెల్ఫేర్ అండ్ డెవలవ్మెంట్ కార్వొరేషన్ తదువరి మొదటవ రోడ్డు, రెండవ రోడ్డు, మూడవ రోడ్డు నందు నిర్వహించిన రోడ్ షో నందు వాల్గొనడం జరిగినది.కూటమి వ్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండున్నర సంవత్సరంలో ఆంధ్ర రాష్ట్రంలో ఎటు చూసినా సంక్షేమం, అభివృద్ధి చేసుకుంటూ వెళ్తోంది ఇచ్చిన మాట వ్రకారం" చేసి చూపించాం". కూటమి బిజెపి కార్వొరేటర్ అభ్యర్థి ఈశ్వర్ వ్రసాద్ గారిని, మేయర్ అభ్యర్థి కోట్ల అజయ్ యాదవ్ గారిని అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరడమైనది #NDAallaince #LocalBodyElection #ChandrababuNaidu #NaraLokesh #pavankalyan #satyakumar<

వైకాపా ఎన్నికల ప్రచారంలో వైటీ శివారెడ్డి



అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 26 :

అనంతపురంలో పేరెన్నిక కలిగిన నాయకుడు, సౌమ్యుడు, రియాల్టర్ వైటి శివారెడ్డి ఎట్టకేలకు వైకాపా తరవున ఎన్నికల వ్రచార గోదాలో దిగారు... ఇటీవల కాలంలో ఎన్నికలకు దూరంగా ఉన్నా... మేయర్ వైకాపా అభ్యర్థి రమేష్ అభ్యర్థనతో రంగంలోకి దిగిన వైటి శివారెడ్డి సాయి నగర్లో రమేష్ గౌడ్ వెంట ఇంటింట వ్రచారం నిర్వహించారు... అనంతరం నగరంలోని తన శ్రేయోభిలాషుల ఇళ్లకు వెళ్లి ఎటువంటి వరిస్థితుల్లో రమేష్ గౌడ్ ను గెలిపించాలని కోరారు... వైటీ శివారెడ్డి రాకతో వైకాపాకు నూతన ఉత్సాహం వచ్చినట్లు అయింది... ఈ ఎన్నికల వ్రచారంలో వైకాపా ముఖ్య నాయకులు కోగటం విజయభాస్కర్ రెడ్డి, నదీమ్ అహ్మద్ సైతం పాల్గొన్నారు

జనసేనలోకి కొనసాగుతున్న చేరికలు..

-6వ డివిజన్ వైసిపి మాజీ కార్పొరేటర్ సుజాత భర్త యోగి రాయల్ చేరిక...





అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 26 :

జనసేన రామ్ నగర్ కార్యాలయంలో పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన జనసేన జిల్లా అధ్యక్షులు శ్రీ టి.సి.వరుణ్ జనసేన అధినేత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై పార్టీలోకి వచ్చినట్లు వ్యాఖ్య... అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ ఆశయాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి జనసేన పార్టీని బలోపేతం చేయాలని టి.సి.వరుణ్ సూచన... అనంతపురం నగర్ పాలక సంస్థ ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా శ్రేణులు వనిచేయాలని టి.సి.వరుణ్ పిలువు... కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు భవాని రవికుమార్, నగర అధ్యక్షులు శ్రీ పొదిలి బాబురావు, సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి, డైరెక్టర్లు శ్రీ నాగేంద్ర, అంకె ఈశ్వర్, సింగనమల నియోజకవర్గం ఇన్చార్జి సాకే మురళి, జిల్లా కార్యదర్శి సంజీవరాయుడు, నగర ఉపాధ్యక్షులు శ్రీ గ్రంధి దివాకర్, నాయకులు నజీర్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి ఆశయాలకు అనుగుణంగా సమాజాభివృద్ధికి కృషి

-బీసీలతో పాటు వాల్మీకులకు న్యాయం చేస్తున్న కూటమి ప్రభుత్వం..పూల నాగరాజు
-అనంతపురం నగరంలో వాల్మీకి జయంతి వేడుకలలో పాల్గొన్న టీడీపి జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 26 :



మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా అనంతపురం నగరంలోని వాల్మీకి ఫంక్షన్ హాల్ నందు వాల్మీకి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు పాల్గొన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి వేడుకల్లో పాల్గొని మహర్షి వాల్మీకి సేవలను స్మరించుకున్నారు. అనంతరం నగరంలోని పాత ఊరులో పవర్ ఆఫీస్ వద్ద ఉన్న మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పూల నాగరాజు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి వ్రభుత్వం బీసీల సంక్షేమానికి, అభివృద్ధికి వ్రాధాన్యతనిస్తూ వనిచేస్తోందని పేర్కొన్నారు. బీసీలతో పాటు వాల్మీకి సామాజికవర్గానికి కూడా న్యాయం జరిగేలా వ్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మహర్షి వాల్మీకి చూపిన మార్గం సమాజానికి స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, ఐక్యతను పెంపొందించేందుకు వ్రతి ఒక్కరూ కృషి చేయాలని వూల నాగరాజు పిలుపునిచ్చారు.



అజేష్ గెలిస్తే.. త్రిబుల్ ఇంజన్ సర్కార్, సమగ్రమైన అభివృద్ధి









-సినీనటుడు, బీజేపీ నేత సాయికుమార్ ప్రజలకు పిలుపు
-అర్బన్ టీడీపీ కార్యాలయానికి వచ్చిన సాయికుమార్
-ఎన్నికలపై ఎమ్మెల్యే దగ్గుపాటి, మంత్రి సత్యకుమార్ తో కలిసి చర్చలు
-గొడ్డలి పార్టీ పాలనకు, మా పాలనకు తేడా గమనించాలన్న దగ్గుపాటి

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 26 :

అనంతపురం నగరంలో బిజెపి మేయర్ అభ్యర్థి అజేష్ ను గెలిపిస్తే... ఇక్కడ త్రిబుల్ ఇంజన్ సర్కార్ తో... అభివృద్ధి వేగవంతమవుతుందని సినీనటుడు, బిజెపి సీనియర్ నాయకుడు సాయికుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన సోమవారం ఉదయం అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వచ్చారు. సాయికుమార్‌కు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, కూటమి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి సత్యకుమార్, దగ్గుపాటితో కలిసి టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ లు, నాయకులతో సమావేశం నిర్వహించారు. మేయర్ అభ్యర్థి అజేష్ తో పాటు 62 డివిజన్లలోని కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా, ఎన్నికల్లో ఎలా ముందుకు వెళ్లాలనే వ్యూహాలపై టీడీపి, బీజేపీ నేతలతో కలిసి వారు సుదీర్ఘంగా సమాలోచనలు జరిపారు.

ఈ సందర్భంగా సాయికుమార్ మీడియాతో మాట్లాడుతూ తనకు అనంతపురం జిల్లాతో చాలా ఏళ్ల క్రితం నుంచే విడదీయరాని అనుబంధం ఉందన్నారు. పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా తాగునీటి పథకాన్ని అప్పట్లో ప్రకటించింది తానేనని ఈ సందర్భంగా గుర్తుచేశారు. చిన్ననాటి నుంచే దేశభక్తి భావాలు కలిగిన తాను 2003లో అధికారికంగా బీజేపీలో చేరానన్నారు. గతంలో అనంతపురం జిల్లాతో పాటు ఏపీలోని వివిధ జిల్లాల్లో, దేశంలోని వలు రాష్ట్రాల్లో బీజేపీ తరఫున విస్తృతంగా ప్రచారం చేసి మంచి విజయాలు సాధించామన్నారు. అనంతపురం జిల్లా ప్రజలు మాట ఇస్తే దానికి కట్టుబడి ఉంటారని అన్న ఆయన, రాజకీయ నాయకుల్లో మార్పు రావాలంటే ప్రజలు కూడా 'ఏమిస్తారని కాదు.. ఏం చేస్తారని' అడగాలన్నారు. తామిచ్చిన హామీలను నెరవేర్చాలని నాయకులను నిలదీసే చైతన్యం చూపాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం కేంద్రంతో పాటు రాష్ట్రంలో కూటమి ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా సాగుతున్నాయని, అనంతపురం నగరంలో ఈ ప్రగతి మరింత వేగవంతం కావాలంటే బీజేపీ మేయర్ అభ్యర్థి అజేష్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ అజేష్ గెలిస్తే నగరానికి 'త్రిబుల్ ఇంజన్ సర్కార్' వస్తుందని.. తద్వారా నియోజకవర్గ రూపురేఖలు మారిపోతాయని సాయికుమార్ అన్నారు. మరోవైపు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ నగరంలో అజేష్ గెలిచాడంటే అనంతపురం అభివృద్ధిపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేక చూపు ఉంటుందన్నారు. గత ఐదేళ్ల కాలంలో 'గొడ్డలి పార్టీ' చేసిన అరాచకాలు, విధ్వంసాన్ని ఒకసారి స్మరించుకోవాలని, అదే సమయంలో ఈ రెండేళ్ల కూటమి పాలనలో జరిగిన ప్రగతిని చూసి ప్రజలు ఓటు వేయాలని కోరారు. వైసిపికి వేసే ప్రతి ఓటూ మునిగిపోవడానికి తప్ప అభివృద్ధికి ఎంతమాత్రం ఉపయోగపడదన్నారు. ప్రజలు తమ ఓటును వృథా చేసుకోవద్దని హితవు పలికారు. నగర సమగ్ర వికాసం కోసం మేయర్ అభ్యర్థి అజేష్‌తో పాటు 62 డివిజన్లలో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులందరినీ అత్యధిక మెజారిటీతో గెలిపించి తిరుగులేని విజయాన్ని అందించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రజలను కోరారు.





నెలవారీ సమీక్ష సమావేశం



అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, అక్టోబర్ 26 :



ంజిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నందు కుష్ఠు వ్యాధి విభాగం జిల్లా అధికారి డా జయలక్ష్మి అధ్యక్షతన జిల్లాలోని డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్లకు నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల పరిధి నందు కుష్ఠ వ్యాధిగ్రస్తులను గుర్తించాలని ప్రతి ఒక్క కేసును తొలిదశలోనే గుర్తించడం వల్ల. అంగవైకల్యం నుంచి రక్షించవచ్చని , సెప్టెంబర్ 11 వ తేదీ నుంచి లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ నిర్వహించడం జరుగుతున్నందున (ఎల్ సి డి సి)ఈ క్యాంపెయిన్ ద్వారా ప్రతి ఇంటిని వైద్య సిబ్బంది సందర్శించిఇంటి నందు ఉన్న ప్రతి ఒక్కరి ని పరీక్షించాలని సూచించారు తద్వారా ఇంత వరకు గుర్తించ బడని కుష్ఠ వ్యాధి సోకిన ప్రతి కేస్ ను గుర్తించి చికిత్స అందించడం జరుగుతుందని,అలాగే కుష్ఠ వ్యాధి గురించి ప్రజలకు ఉన్న అనుమానాలు అపోహలు ను అవగాహనా కార్యక్రమాలు ద్వారా తొలగించాలని తెలిపారు . ముక్యంగా కుష్ఠ వ్యాధి అతి సాధారణ మైనదని. కుష్ఠ వ్యాధి ఏ దశలో వున్నా 6 నెలలు , లేదా 12 నెలలు. బహుళ ఔషధ చికిత్సతో నయమతుందని తెలిపారు అలాగే అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల నందు మందులు ఉచితంగా లభిస్తా వని తెలిపారు . కుష్ఠ వ్యాధి వల్ల స్పర్శ కోల్పోయిా అంగవైకల్యం ఏర్పడి వారు జిల్లా కుష్ఠ వ్యాధి అధికారి సంతకంతో ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టు కొంటె 6 వేల రూపాయల పెన్షను పొందవచ్చని అలాంటి అర్హత కలిగిన వారిని గుర్తించి వారికీ సహకరించాలని సిబ్బందిని కోరారు ,అలాగే అంగవైకల్యం ఉన్నవారికి శాస్ర చికిత్సలు ద్వారా నయం చేయడం జరుగుతుందని ,ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డి పి యం ఆర్ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు . ఈ సమావేశం నందు పారామెడికల్ అధికారి నాగన్న , ఆరోగ్య విద్యా అధికారి గంగాధర్,ఫిజియో థెరపిస్టు ఈ రాముడు,పారామెడికల్ అధికారులు రామదాస్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్డీఏ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా హరీష్ బాబు ఎన్నికల ప్రచారం...









-16, 19, 11వ వార్డుల్లో బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం..
-చైర్మన్ అభ్యర్థి పసిశే సుధాకర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి..

ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబరు 26:--

ధర్మవరం మున్సిపల్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది. ఇందులో భాగంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి నియోజకవర్గ ఇన్‌చార్జి హరీష్ బాబు సోమవారం ధర్మవరం పట్టణంలోని 16వ, 19వ, 11వ వార్డుల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. బీజేపీ తరఫున పోటీ చేస్తున్న 16వ వార్డు అభ్యర్థి కృష్ణాపురం రజియా బేగం, 19వ వార్డు అభ్యర్థి గుండా పద్మావతి, 11వ వార్డు అభ్యర్థి జూటూరు వెంకటేష్‌లతో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయా వార్డుల్లో పర్యటించి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని 16వ వార్డు అభ్యర్థి కృష్ణాపురం రజియా బేగం, 19వ వార్డు అభ్యర్థి గుండా పద్మావతి, 11వ వార్డు అభ్యర్థి జూటూరు వెంకటేష్‌లను కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయా వార్డుల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని, వార్డుల అభివృద్ధికి కృషి చేసే అభ్యర్థులకు ప్రజలు తమ మద్దతు అందించాలని కోరారు. ధర్మవరం మున్సిపల్ చైర్మన్ పదవికి ఎన్డీఏ కూటమి తరఫున పోటీ చేస్తున్న వరిశే సుధాకర్ ని సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని హరీష్ బాబు ప్రజలను కోరారు.

-పట్టణ అభివృద్ధికి ఎన్డీఏ అభ్యర్థులకు మద్దతివ్వండి..

ధర్మవరం పట్టణంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, వార్డుల్లో స్థానిక సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందేందుకు ఎన్డీఏ కూటమి అభ్యర్థులు కృషి చేయాలని హరీష్ బాబు పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రజలు తమ విలువైన ఓటును వినియోగించి బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులతో పాటు ఎన్డీఏ చైర్మన్ అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కౌన్సిలర్ అభ్యర్థులతో పాటు చైర్మన్ అభ్యర్థి విజయానికి కూడా కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయా వార్డుల్లో అభ్యర్థుల విజయానికి మద్దతు కూడగట్టారు.

రాప్తాడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జోరు











-స్థానిక ఎన్నికల వ్యూహాలపై ఎమ్మెల్యే పరిటాల సునీత దిశా నిర్దేశం
-నసనకోట, మాదాపురం, ఎం.సి.పల్లి ఎంపీటీసీల ఏకగ్రీవ ఎన్నికపై హర్షం
-అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సునీత
-మహర్షి వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే
రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 26 :

రాప్తాడు నియోజకవర్గంలో జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా పని చేయాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. ఎంపీటీసీలుగా ఏకగ్రీవంగా ఎన్నికైన పలువురు నేతలు.. ఎమ్మెల్యే సునీతను కలిశారు. రామగిరి మండలానికి చెందిన నసనకోట ఎంపీటీసీ అభ్యర్థి కాశి భారతి, మాదాపురం ఎంపీటీసీ అభ్యర్థి గంగాదేవి, ఎం.సీ.పల్లి ఎంపీటీసీగా రాధాకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ విజయంతో రామగిరి మండలంలో టీడీపీ బలం ఏంటన్నది మరోసారి నిరూపితమైంది. ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థులతో పాటు గ్రామ, మండల ముఖ్య నాయకులు వెంకటాపురంలోని నివాసంలో ఎమ్మెల్యే పరిటాల సునీతని మర్యాదపూర్వకంగా కలిశారు. అభ్యర్థులకు, నాయకులకు అభినందనలు తెలిపారు. అనంతరం కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో పరిటాల సునీత కీలక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, మండల కన్వీనర్లు, జెడ్పిటిసి, ఎంపీటీసీ అభ్యర్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణ, అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేసి, ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా ఎన్నికల్లో భారీ విజయాలు నమోదు చేయాలని ఆమె పిలుపునిచ్చారు. మనం చేసిన అభివృద్ధి ఇంటింటికీ వెళ్లి వివరించాలన్నారు. ఎక్కడా గొడవలకు తావు లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూసుకోవాలన్నారు. మరోవైపు రామగిరి మండలం ఎగువపల్లి గ్రామానికి చెందిన వైసీపీ ముఖ్య నాయకుడు చిగిచెర్ల రవి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే సునీత ఆయనకు కండువా వేసి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ విధానాలు నచ్చకపోవడం, ఎమ్మెల్యే సునీతతోనే అభివృద్ధి సాధ్యమన్న నమ్మకంతోనే పార్టీలో చేరినట్లు రవి తెలిపారు.

-మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా ఎమ్మెల్యే సునీత తన నివాసంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రామాయణ మహాకావ్యం ద్వారా ధర్మం, సత్యం, మానవీయ విలువలతో కూడిన ఆదర్శ జీవితానికి మహర్షి వాల్మీకి మార్గదర్శనం చేశారని కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వాల్మీకి జయంతిని రాష్ట్ర వేడుకగా ప్రకటించి, పాలనలోనూ ధర్మబద్ధత, న్యాయం, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారని గుర్తుచేశారు. ఆ మహర్షి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని, ఆయన చూపిన ధర్మమార్గంలో మనమంతా పయనించాలని ఎమ్మెల్యే సునీత పిలుపునిచ్చారు.

వాల్మీకి మహర్షి అడుగుజాడల్లో నడుద్దాం..ఎమ్మెల్యే అమిలినేని


- అంగరంగ వైభవంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు
- వాల్మీకి సోదరులు, మహిళా నాయకురాళ్ళతో కలసి వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించిన ఎమ్మెల్యే అమిలినేని
- రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కళ్యాణదుర్గంలో ప్రశాంతంగా నామినేషన్ ప్రక్రియ జరిగింది..ఇది కూటమి ప్రభుత్వ విజయం
- కళ్యాణదుర్గం పట్టణం ఊహించని విధంగా అభివృద్ధి జరుగుతుంది..
- నన్ను నమ్మి గెలిపించిన ప్రజలకు ఋణపడి ఉంటా..చాపిరి చెరువుకు నీళ్లు ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది..
- 2028 మార్చి నాటికి జీటీపీతో పాటు అన్ని చెరువులకు నీళ్లు అందిస్తాం.
- కూటమి అభ్యర్థులకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించండి

కళ్యాణదుర్గం నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 26 :





గత వైసీపీ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి చేయకుండా అవినీతి, అక్రమాలు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారని, రాష్ట్రంలో వైసీపీ నాయకులు అల్లర్లు సృష్టించడమే పనిగా పెట్టుకున్నారని వారి నాయకుడే మూర్ఖుడు కాబట్టి ఆయన అడుగుజాడల్లో వైసీపీ నాయకులు ప్రవర్తిస్తున్నారని ఏ నియోజకవర్గంలోనూ జరగని విధంగా ఎలాంటి గొడవలు, అల్లర్లు లేకుండా ప్రశాంత వాతావరణంలో అన్ని పార్టీల వాళ్ళు నామినేషన్ లు వేయగలిగారంటే అది కూటమి ప్రభుత్వ విజయమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు..నేడు రామాయణ రచయిత మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ప్రజావేదికలో స్థానిక వాల్మీకి సోదరులు, మహిళా నాయకురాళ్ళతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ మన ప్రాంతంలో తాగునీటి ఇబ్బందులకు ముఖ్యకారకులు గత వైసీపీ పాలకులని, ఉమ్మడి అనంత జిల్లాకు తాగునీటి కోసం నాడు భగవాన్ సత్యసాయి నీళ్లు అందిస్తే వాటిని నిర్వహించే వైసీపీ కాంట్రాక్టర్లు కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా బకాయిలు పెట్టడంతో కార్మికులు దీక్షలు చేసి నీటిని వదలకుండా ఉండటంతోనే నీళ్లు అందకుండా పోతున్నాయని ఇక ముందు అలాంటి ఇబ్బందులు రాకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టణంలోని 13 వేల ఇళ్లకు కుళాయి ఇచ్చేందుకు 179 కోట్ల రూపాయలతో పనులు జరుగుతున్నాయని, అంతే కాకుండా జీటీపీతో పాటే నియోజకవర్గంలోని చెరువులకు కూడా 2028 మార్చి నాటికి కృష్ణా జలాలతో నింపుతామని, మొన్న చాపిరి చెరువుకు నీళ్లు ఇవ్వడంతో ప్రజల్లో కూడా నమ్మకం పెరిగిందని, ఎట్టి పరిస్థితిలో కూడా వైసీపీకి ఓటు వేయకుండా కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.



రూపురేఖలు మారుస్తా లాంటి బడా హామీ ఇవ్వలేను

-చిరు వ్యాపారులకు వెన్నుదన్నుగా ఉంటా
-ఇంటి అనుమతులు పారదర్శకంగా ఉంటాయి
-అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థకు ఒక రూపు తెస్తా
-ఎన్నికల ప్రచారంలో వైకాపా మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్
అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 26 :



ప్రాథమిక విద్యాభ్యాసం నుండి ఉన్నత చదువుల వరకు ఇక్కడే చదివా! నగర పరిస్థితి అంతా నాకు బాగా తెలుసు.... అనంత రూపురేఖలు మారుస్తా లాంటి బడాబడా హామీలు ఇచ్చి మీ ముందు దోషిగా నిలబడలేను... సామాన్యుడిని నేను... నగరానికి సేవ చేసే భాగ్యం కలిగింది... నన్ను ఆశీర్వదించండి అంటూ ఎన్నికల ప్రచారంలో వైకాపా మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ చేస్తున్న ప్రచారానికి విశేష స్పందన లభిస్తోంది.. రమేష్ చేస్తున్న చిన్న చిన్న వాగ్దానాలు ప్రజలను ఎంతో ఆలోచింప చేసేవిగా ఉన్నాయని మేధావులు అభిప్రాయవడుతున్నారు... రోడ్డు పక్కన చిరు వ్యాపారులు ఇటు అధికారులతోనూ, అటు స్థానిక నేతల బెదిరిం పులతోనూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు... ఆనుపత్రి వద్ద వందల కుటుంబాల చిరు వ్యాపారులు రోడ్డు మీద పడే దుస్థితి ఏర్పడింది... ప్రతి చోటా చిరు వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు... ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని చిరు వ్యాపారులకు వెన్నుదన్నుగా నిలుస్తానని మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ ఎన్నికల హామీ ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది... ఇక ఇంటి అనుమతుల విషయం వస్తే రెండు సెంట్లు స్థలంలో ఇల్లు నిర్మించుకోవాలన్న నవాలక్ష నిబంధనలతో పాటు స్థానిక నేతల, అధికారుల నుండి మామూళ్ల ఒత్తిడి తీవ్రంగా ఉంది.. ఇల్లు కట్టుకోవడానికి ప్రజలు భయపడే పరిస్థితి ఏర్పడింది... వైకాపా మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ ఇంటి అనుమతుల విషయంలో పారదర్శకతను పాటిస్తానని హామీ ఇవ్వడం వెనుక మతలబు ఇదేనని ప్రజలు చర్చించుకుంటున్నారు... ఈ హామీ సామాన్యులను ఆకట్టుకునే విధంగా ఉందని వలువురు పేర్కొంటున్నారు... ఇక నగరంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది.. చిన్నపాటి వర్షానికి రోడ్లన్నీ జలమయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు... కొన్నిచోట్ల మురికి నీరు వెళ్లడానికి వీలు లేక దుర్వాసన వెదజల్లుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.... రమేష్ గౌడ్ డ్రైనేజీ వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానని ప్రజలకు నొక్కి చెబుతున్నారు.. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లాంటి అసాధ్యమైన హామీలు ఇవ్వకుండా, డ్రైనేజీ వ్యవస్థ పూర్తిస్థాయిలో మెరుగుపరిస్తానని హామీలు ఇస్తుండడంతో ప్రజలు ముఖ్యంగా డ్రైనేజీ బాధిత ప్రజలు రమేష్ గౌడు వైపు మొగ్గు చూపే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అంచనా... ఏది ఏమైనప్పటికీ నవంబర్ 1న అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.

అభివృద్ధిని సంక్షేమాన్ని ప్రజల దరి చేరుస్తా-ఒక్క అవకాశం ఇవ్వండి

-అనుభవం ఉన్నవ్యక్తికి అస్తవ్యస్త విధానాలతో పులివెందుల అభివృద్ధి కుంటుపడింది
-ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి మా లక్ష్యం
-పులివెందుల టిడిపి ఇన్చార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి
పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 26

అభివృద్ధిని సంక్షేమాన్ని పేద ప్రజల దరిచేరుస్తామని ఒక అవకాశం ఇచ్చి చూడాలని, దశాబ్ద కాలంగా అధికారం అనుభవించి అస్తవ్యస్త విధానాలతో అనాలోచిత నిర్ణయాలతో అభివృద్ధి కుంటువడిందని, ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధి చేస్తామని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. పులివెందుల పురపాలక సంస్థ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుండి తనదైన శైలిలో అభ్యర్థుల ఎంపికనుండి నామినేషన్ల ప్రక్రియ వరకు సమగ్ర విధానాలతో అనంతరం కూటమి ప్రభుత్వ హయాంలో అందించిన సంక్షేమాలను ప్రజల వద్దకు చేరి ప్రజలకు వివరిస్తూ అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలో మన ఆలోచన నిర్ణయాలతో అభివృద్ధి పనుల పేరుతో నిధుల పరంపర సాగినప్పటికీ అనుయాయులు దోచుకుని దాచుకున్నారని, రెండున్నర ఏళ్ల ప్రభుత్వ హయాంలో ప్రజలకు చేసిన వనులను వివరిస్తూ వారి ముందుకు వచ్చి ఓటు అడుగుతున్నామని పులివెందుల పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లినందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాబోయే రోజుల్లో పులివెందుల రూపురేఖలు పూర్తిగా మారిపోయేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నామని ప్రజల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ మౌలిక సదుపాయాల కల్పన పట్టణ అభివృద్ధి స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్న హామీతో అన్ని వర్గాల ప్రజల మన్ననలతో పురప్రజల మనసు గెలుచుకునే ప్రయత్నం చేస్తున్నాము, ఏది ఏమైనప్పటికీ పులివెందుల ప్రజలు అనుభవానికి ప్రాధాన్యత ఇస్తారా, లేక అభివృద్ధి నినాదాని అందుకుని కూటమి ప్రభుత్వానికి అవకాశం ఇచ్చేందుకు ప్రజలు ఆలోచిస్తున్నారని, ఎన్నికల ప్రక్రియ పూర్తయి ఫలితాలు వెల్లువడేంతవరకు ఎదురుచూడాల్సిందేనని పలువురు పేర్కొంటున్నారు.



రాజకీయాల కోసం దౌర్జన్యాలు, హత్యలా?





-జగన్ అరాచకాలపై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం
- 3, 7, 15, 16వ డివిజన్లలో విస్తృతంగా ప్రచారం
-అభివృద్ధి పక్కనపెట్టి పంచాయతీల నిధులు ఆపేశారు
-మేము చేసిన అభివృద్ధి చూసి ఓటు వేయాలని దగ్గుపాటి విజ్ఞప్తి

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 26 :

వైఎన్ జగన్ మోహన్ రెడ్డి రాజకీయాల కోసం దౌర్జన్యాలు, అక్రమాలు, దాడులను అస్త్రాలుగా వాడుకుంటున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఆయన పలు డివిజన్లలో మేయర్ అభ్యర్థి అజేష్ బాబుతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విస్తృతంగా పర్యటించారు. ప్రచారంలో భాగంగా 3వ డివిజన్ అభ్యర్థి రాధా తరపున తారకాపురం కాలనీలో, 7వ డివిజన్ అభ్యర్థి సతీష్ గజపతిరాజు తరపున వేణుగోపాల్ నగర్, 15వ డివిజన్ అభ్యర్థి మహేశ్వరి తరపున నీరుగంటి వీధిలో, 16వ డివిజన్ అభ్యర్థి బండి రాజేశ్వరి తరపున ఉమా నగర్ ఎల్లమ్మ గుడి వీధిలో స్థానిక నాయకులతో కలిసి ఓటర్లను ప్రత్యక్షంగా కలుసుకున్నారు. ఈ ప్రచార కార్యక్రమానికి ప్రజల నుండి, మహిళల నుండి అనూహ్యమైన స్పందన లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని నెంబర్-1 చేయాలనే లక్ష్యంతో అహర్నిశలు శ్రమిస్తుంటే, జగన్ మాత్రం రాష్ట్రాన్ని రావణకాష్ఠంలా మార్చడానికి కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. గత 2021 స్థానిక సంస్థల ఎన్నికల్లో పుంగనూరు, మాచర్ల, పులివెందుల వంటి ప్రాంతాల్లో బలవంతపు ఏకగ్రీవాలు, 1,045 నామినేషన్ల ఉపసంహరణలు, కిడ్నాప్‌లు, దాడులు మరియు 3 హత్యలకు పాల్పడి అరాచకాలు సృష్టించారని మండిపడ్డారు. ఎన్నికలను అడ్డుకోవడానికి, బీ‌ఫారాలకు రిజర్వేషన్లు దక్కకుండా చేయడానికి 59 కేసులు వేయడమే కాకుండా, 12,600 కోట్ల పంచాయతీ నిధులను నిలిపివేసి గ్రామీణాభివృద్ధిని దెబ్బతీశారని ఆరోపించారు. మేనకోడలి పెళ్లికి కనీసం చోటు ఇవ్వకుండా అడ్డువడుతున్న జగన్, చరిత్రలో ఒక 'కంసమామ'గా నిలిచిపోతారని, ఆయన మానసిక స్థితి దీని ద్వారానే అర్థమవుతోందని ఎద్దేవా చేశారు. జగన్‌కు ఎలాంటి రాజకీయ, మానవతా విలువలు లేవని, శవాలను అడ్డం పెట్టుకుని రాజకీయం చేయడం, అక్రమాలతో ఎన్నికల్లో గెలవడమే ఆయన నైజమని విమర్శలు చేశారు. మరోవైపు గత రెండున్నర ఏళ్లుగా కూటమి ప్రభుత్వం నగరంలో చేపట్టిన ప్రతిష్టాత్మక అభివృద్ధి పనులను, పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రాబోయే రోజుల్లో అనంతపురం నగరాన్ని మరింత అభివృద్ధి చేయాలన్నా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అవుటర్ రింగ్ రోడ్డు, ఎయిర్ పోర్ట్ వంటివి రావాలన్నా మేయర్ అభ్యర్థి అజేష్ ను గెలిపించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు













నగరంలో హోరెత్తిన కూటమి ఎన్నికల ప్రచారం

-ప్రత్యేక ఆకర్షణగా బీజేపీ నేత, సినీ హీరో సాయికుమార్
-ఎమ్మెల్యే దగ్గుపాటి అధ్వర్యంలో 47, 48, 49, 53 డివిజన్లలో రోడ్ షో, ప్రచారం
-సినీ డైలాగ్స్, ప్రసంగంతో ఆకట్టుకున్న సాయికుమార్
-62చోట్ల కూటమిని గెలిపించి వైసీపీ ఉనికి లేకుండా చేయాలన్న దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 26 :

అనంతపురం నగరం కూటమి నేతల ప్రచారంతో హోరెత్తింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని పలు డివిజన్లలో ముమ్మరంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ప్రచారంలో ప్రముఖ సినీ నటుడు, బీజేపీ సీనియర్ నేత సాయికుమార్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్ గారు, కూటమి మేయర్ అభ్యర్థి అజేష్ బాబు గారు సంయుక్తంగా పాల్గొన్నారు. 47వ డివిజన్ బీజేపీ అభ్యర్థి నాగేంద్ర (కొవ్వూరు నగర్), 48వ డివిజన్ టీడీపీ అభ్యర్థి సంగీత (లక్ష్మీ నగర్), 49వ డివిజన్ టీడీపీ అభ్యర్థి బషీరున్ (ఆజాద్ నగర్), మరియు 53వ డివిజన్ జనసేన అభ్యర్థి తేజ రాయల్ (6వ రోడ్డు) తరపున నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పలు చోట్ల రోడ్ షో నిర్వహించగా ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. మరికొన్ని చోట్ల సాయికుమార్, ఎమ్మెల్యే దగ్గుపాటి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఎంతో సాదరంగా స్వాగతం పలికారు. సినీ నటుడు సాయికుమార్ తన మార్క్ డైలాగులతో ముస్లిం మైనారిటీలు, స్థానికులను విశేషంగా ఆకట్టుకున్నారు. "నాది మాది పరాయితనం, మాది నాది అంటే కిరాయితనం, మనది మనందరిదీ అంటే మనతనం, మంచితనం, మగతనం!" అంటూ డైలాగ్ చెప్పగా ప్రజల నుంచి పెద్ద ఎత్తున చప్పట్లు వచ్చాయి. అజేష్ బాబు పేరులోనే కర్తవ్యం ఉందని, ఆయనను గెలిపించడం మన బాధ్యతని అన్నారు. 1983 నుంచి తాను దేశమంతా తిరుగుతున్నానని, ఇవాళ ప్రపంచవ్యాప్తంగా ఇండియా పేరు మారుమ్రోగుతోందని, విదేశాల్లో ఇండియా అంటే మోడీ అంటున్నారని ప్రశంసించారు. తనకు మతం గితం లేదని, దేశం కోసం పనిచేసే మోడీకి ముస్లిం సోదరుల మద్దతు కూడా పూర్తిగా ఉందన్నారు. గతంలో బెంగాల్‌తో పాటు నందిగామలోనూ కూటమి గెలుపునకు ముస్లింలే కారణమయ్యారని గుర్తుచేశారు. తన జీవితానికి, 'పోలీస్ స్టోరీ' సినిమాకు మెగాస్టార్ చిరంజీవి బ్లెస్సింగ్స్ ఇచ్చారని.. పవన్ కళ్యాణ్ ఆప్యాయత ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. తాను సత్యసాయి బాబా భక్తుడినని, ఉమ్మడి జిల్లాలో సత్యసాయి తాగునీటి పథకం పేరును అప్పట్లో ప్రకటించింది తానేనని సాయికుమార్ గారు గుర్తుచేసుకున్నారు. "కూటమిలోని టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నేతలు కనిపించే మూడు సింహాలైతే.. కనిపించని నాల్గవ సింహం ప్రజలే అని సాయికుమార్ పవర్‌ఫుల్ డైలాగ్ చెప్పారు. "దేశం మనకేం చేసింది కాదు.. దేశానికి మనం ఏం చేశామన్నది ముఖ్యమన్నారు. కేంద్రంలో మోడీ గారు, రాష్ట్రంలో చంద్రబాబు గారు , పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం, ఇక్కడ నగరంలో మన అజేష్ మేయర్ అయితే 'త్రిబుల్ ఇంజన్ సర్కార్' పవర్‌తో అనంతపురానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్‌తో పాటు, నగర సమీపంలోకి ఎయిర్‌పోర్ట్ కూడా తీసుకొస్తామన్నారు. రాబోయే రోజుల్లో నేను మళ్లీ మీ ముందుకు వస్తే.. విమానంలోనే వచ్చేలా అనంతపురాన్ని అభివృద్ధి చేసి చూపిస్తారన్నారు. మీరు కూటమిని గెలిపిస్తే.. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేలా అజేష్ గారిని, దగ్గుపాటి ప్రసాద్ గారిని నేనే స్వయంగా అడుగుతానని సాయికుమార్ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు మాట్లాడుతూ నగరంలో జరుగుతున్న, జరగబోయే అభివృద్ధి కార్యక్రమాలపై సుదీర్ఘంగా వివరించారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో అనంతపురం నగరం తీవ్రంగా నష్టపోయిందన్నారు. గొడ్డలి పార్టీ నేతలు నగర సంపదను దోచుకుతిన్నారు తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ కొద్ది కాలంలోనే పెండింగ్ పనులన్నింటినీ ఒక్కొక్కటిగా పూర్తి చేస్తూ ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. నగరంలో రోడ్ల విస్తరణ, తాగునీటి సరఫరా మెరుగుదల, డ్రైనేజీ వ్యవస్థల ఆధునికీకరణ పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. అనంతపురం సమగ్ర వికాసం చెందాలంటే కార్పొరేషన్‌లోనూ కూటమి జెండా ఎగరాలన్నారు. బీజేపీ మేయర్ అభ్యర్థి అజేష్ బాబు ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి అని.. ఆయనను మీరు అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే కేంద్రం నుంచి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నుంచి నగరానికి ప్రత్యేక నిధులు వస్తాయన్నారు. 62 డివిజన్లలో కూటమి అభ్యర్థులను గెలిపించి, వైసిపి ఉనికి లేకుండా చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు.















వార్డువార్డునా ప్రచార జోరు.. విజయమే ధ్యేయంగా కూటమి నేతల అడుగులు!

- పుట్టపర్తిలో కూటమి ఎన్నికల సమరభేరి!
- 28 వార్డులపై గురి.. చైర్మన్ పీఠమే లక్ష్యం
- అభివృద్ధి అజెండాతో ప్రజల్లోకి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి
- చిత్రావతి సుందరీకరణ నుంచి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వరకు హామీలు.. అడుగడుగునా మహిళల మంగళహారతులు

పుట్టపర్తి నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 26 :

పుట్టపర్తి మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. మున్సిపల్ చైర్మన్ పీఠంతో పాటు 28 వార్డుల్లో విజయం సాధించడమే లక్ష్యంగా కూటమి నేతలు ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రజల్లోకి వెళ్లి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పలుచోట్ల మహిళలు మంగళహారతులతో స్వాగతం పలకడంతో ప్రచారానికి ఉత్సాహం నెలకొంది. సాయినగర్, పెద్ద బజార్, గోవిందపేట, కుమ్మరిపేట, వివేకానంద రోడ్డు, గోపురం ఈస్ట్, గోపురం వెస్ట్, సమాధి రోడ్డు, చిత్రావతి గుట్ట, గోకులం, బైపాస్ రోడ్డు, ప్రశాంతి గ్రామం తదితర ప్రాంతాల్లో కూటమి నేతలు విస్తృతంగా పర్యటించారు. స్థానికులతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. హనుమాన్ సర్కిల్‌లో నిర్వహించిన బహిరంగ సభలో పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాలపై తమ ప్రణాళికలను వివరించారు.

-అభివృద్ధే ప్రధాన అజెండా.. పుట్టపర్తికి కొత్త రూపు!

పుట్టపర్తిని పరిశుభ్రమైన, సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని కూటమి నేతలు పేర్కొన్నారు. చిత్రావతి నది సుందరీకరణ, రహదారుల అభివృద్ధి, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పర్యాటు, సురక్షిత తాగునీటి సరఫరా, పేదలకు పక్కా ఇళ్లు, ఇంటి స్థలాలు లేనివారికి పట్టాల పంపిణీ వంటి అంశాలను ప్రజల ముందుంచారు.

-ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పుట్టపర్తి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పర్యాటుతో పాటు ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందించేందుకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్ది, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే తమ సంకల్పమని పేర్కొన్నారు.

-గత పాలనలో పుట్టపర్తి అభివృద్ధి ఎక్కడ?

వైసీపీ పాలనపై పల్లె రఘునాథ్ రెడ్డి విమర్శలు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, పుట్టవర్తి అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని విమర్శించారు. మాటలు కోటలు దాటినా, క్షేత్రస్థాయిలో ప్రజలకు కనిపించే అభివృద్ధి మాత్రం జరగలేదని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చొరవతో చిత్రావతి నది సుందరీకరణతో పాటు నది ఒడ్డున, ఆర్టీసీ డిపో వద్ద చిల్డ్రన్ పార్కుల అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. చిత్రావతి బ్రిడ్జి వద్ద డైలీ మార్కెట్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

-హంద్రీ-నీవా నీటితో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం!

పుట్టపర్తి ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. హంద్రీ-నీవా సుజల స్రవంతి ద్వారా చిత్రావతి డ్యామ్, రెడ్డికుంట చెరువును నీటితో నింపే దిశగా కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా మున్సిపాలిటీ నూతన భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి, పరిపాలనకు అవసరమైన సదుపాయాలను మెరుగుపరుస్తామని చెప్పారు.

-28 వార్డుల్లో గెలుపే ధ్యేయం.. శ్రేణులకు నేతల పిలుపు

మున్సిపల్ చైర్మన్ పదవితో పాటు మొత్తం 28 వార్డుల్లో కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పల్లె సింధూర రెడ్డి, పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణ అభివృద్ధిని ప్రధాన ఎన్నికల అజెండాగా తీసుకుని ప్రజల మద్దతుతో విజయం సాధించాలని కోరారు. కూటమి నేతల ప్రచార కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

















పుట్టపర్తి అభివృద్ధిపై పల్లె రఘునాథ్ రెడ్డి హాట్ కామెంట్స్!

- ఐదేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం.. అరాచకాలు, దౌర్జన్యాలే మిగిలాయి!"
- పుట్టపర్తికి చేసింది జీరో.. టీడీపీ హయాంలో రూపొందిన అభివృద్ధి ప్రణాళికలను తమ ఖాతాలో వేసుకోవడం వైసీపీకి అలవాటుగా మారింది!

పుట్టపర్తి నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 26 :

పుట్టపర్తి నియోజకవర్గంలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి పనులన్నీ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోనే రూపుదిద్దుకున్నాయని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి వ్యాఖ్యానించారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పాలనలో పుట్టవర్తికి జరిగిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కంటే అరాచకాలు, దౌర్జన్యాలకే ప్రాధాన్యం ఇచ్చారని, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ పాలన సాగించారని పల్లె రఘునాథ్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రజలకు అభివృద్ధి చేసి చూపించలేని నాయకులు రాజకీయాల్లో ఆత్మపరిశీలన చేసుకోవాలని, ఇలాంటి నాయకులు రాజకీయ సన్యాసం తీసుకోవడమే మంచిదని ఘాటు వ్యాఖ్యలు చేశారు.



-గ్రీన్‌ఫీల్డ్ హైవేపై క్రెడిట్ వార్!

పుట్టవర్తి ప్రాంత అభివృద్ధికి కీలకమైన గ్రీన్‌ఫీల్డ్ హైవే, ఎన్‌హెచ్-342 రహదారుల అంశాన్ని ప్రస్తావిస్తూ.. 2017 వ సంవత్సరంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో సంప్రదింపులు జరిపి, ఈ ప్రాజెక్టుల కోసం కృషి చేసింది చంద్రబాబు నాయుడు ప్రభుత్వమేనని పల్లె పేర్కొన్నారు. టీడీపీ హయాంలో చేపట్టిన ప్రయత్నాలకు వైసీపీ తమదిగా ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదమని విమర్శించారు.

-మాటలతో కాదు.. అభివృద్ధితోనే సమాధానం చెబుతాం!"

పుట్టవర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడం తమ లక్ష్యమని పల్లె రఘునాథ్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన, రహదారుల అభివృద్ధి, నియోజకవర్గ సమగ్ర ప్రగతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు.

అనంతపురం నగరం 55వ డివిజన్ లో కూటమినేతల ప్రచారంలో భాగంగా ప్రముఖ సినీ నటుడు బిజెపి సీనియర్ నేత సాయి కుమార్ ప్రత్యేక ఆకర్షనీయంగా నిలిచారు



అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 26 :

ఈరోజు రాఘవేంద్ర స్వామి టెంపుల్ ఫస్ట్ రోడ్ నందు మంత్రి సత్య కుమార్, సినీ నటుడు, బిజెపి సీనియర్ నేత సాయి కుమార్, బిజెపి నేతలు, జనసేన అహుడ చైర్మన్, వరుణ్, 55వ డివిజన్ డీజ్ఞో కూటమి అభ్యర్థి ఈశ్వర్ ప్రసాద్, కూటమి నాయకులతో కలిసి స్వామివారికి ప్రత్యేకమైన పూజలు నిర్వహించిన శ్రీమతి తుల్జాపూర్ స్వప్న, చైర్ పర్సన్, ఆంధ్రప్రదేశ్ వీరశైవ లింగాయత్/లింగ బలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ తదుపరి మొదటవ రోడ్డు, రెండవ రోడ్డు, మూడవ రోడ్డు నందు నిర్వహించిన రోడ్ షో నందు పాల్గొనడం జరిగినది.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండున్నర సంవత్సరంలో ఆంధ్ర రాష్ట్రంలో ఎటు చూసినా సంక్షేమం, అభివృద్ధి చేసుకుంటూ వెళ్తోంది ఇచ్చిన మాట ప్రకారం" చేసి చూపించాం". కూటమి బిజెపి కార్పొరేటర్ అభ్యర్థి ఈశ్వర్ ప్రసాద్ ని, మేయర్ అభ్యర్థి కోట్ల అజయ్ యాదవ్ ని అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరడమైనది









నగర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతాం



-వైసీపీ మేయర్ అభ్యర్థి సి. రమేష్ గౌడ్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 26 :

అనంతపురం నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారం ముమ్మరమైంది. వైసీపీ మేయర్ అభ్యర్థి సి. రమేష్ గౌడ్, నగర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని పేర్కొంటూ, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. అనంతపురం నగరంలోని 22, 23వ డివిజన్లలో పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తో కలసి మేయర్ అభ్యర్థి సి. రమేష్, కార్పొరేటర్ అభ్యర్థులు ఐశ్వర్య గోవింద రెడ్డి, చంద్రశేఖర్ బాబు లతో పాటు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి, వైసీపీ అభ్యర్థులకు మద్దతుగా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. అనంతపురం నగర ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తూ నగరాభివృద్ధికి పనిచేస్తామని తెలిపారు. వైసీపీ అభ్యర్థుల గెలుపుతోనే నగరాభివృద్ధి సాధ్యమవుతుందని రమేష్ గౌడ్ తెలియజేశారు. ప్రచార కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ కొగటం విజయ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే చవ్వా రాజశేఖర్ రెడ్డి, నదీమ్, వెన్నపూస రవీంద్రారెడ్డి, వైవీ శివారెడ్డి, ఎరిపిరెడ్డి, ప్రియాంక అనుదీప్,తబ్రేజ్, షకీల్, కామర్ తాజా, తదితర పార్టీ నాయకులు ప్రజలతో కలిసి ప్రచారం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు విడివిడిగా వార్డుల్లోకి వెళ్లి, వైసీపీ విధానాలను వివరిస్తూ ఓటర్ల మద్దతు కోరుతున్నారు. అనంతపురం నగరపాలక సంస్థ ఎన్నికలలో మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్‌తో పాటు, వివిధ డివిజన్లలో పోటీ చేస్తున్న వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం కొనసాగిస్తున్నారు. ప్రచారంలో భాగంగా రమేష్ గౌడ్ ఇప్పటికే నగరంలోని పలు డివిజన్లను సందర్శించి, మరియు ఏ కే ఎస్ ఫయాజ్, తో కలిసి స్థానికులు మైనార్టీ మతపెద్దలతో సమావేశమై మద్దతు కోరారు. మేయర్‌గా ఎన్నికైతే ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తానని ఆయన ప్రకటించారు.























నగర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతాం

- వైసీపీ మేయర్ అభ్యర్థి సి. రమేష్ గౌడ్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 26 :



అనంతపురం నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారం ముమ్మరమైంది. వైసీపీ మేయర్ అభ్యర్థి సి. రమేష్ గౌడ్, నగర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని పేర్కొంటూ, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. అనంతపురం నగరంలోని 22, 23వ డివిజన్లలో మేయర్ అభ్యర్థి సి. రమేష్ గౌడ్, 22వ డివిజన్ కార్పొరేటర్ వైసీపీ అభ్యర్థి ఐశ్వర్య గోవింద రెడ్డి, 23వ డివిజన్ కార్పొరేటర్ వైసీపీ అభ్యర్థి వీరే చంద్రశేఖర్ బాబు లతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి, వైసీపీ అభ్యర్థులకు మద్దతుగా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. అనంతపురం నగర ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తూ నగరాభివృద్ధికి పనిచేస్తామని తెలిపారు. వైసీపీ అభ్యర్థుల గెలుపుతోనే నగరాభివృద్ధి సాధ్యమవుతుందని రమేష్ గౌడ్ తెలియజేశారు. ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ కొగటం విజయ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే చవ్వా రాజశేఖర్ రెడ్డి, నదీమ్, వెన్నపూస రవీంద్రారెడ్డి, వైవీ శివారెడ్డి, ప్రియాంక అనుదీప్ తదితర పార్టీ నాయకులు ప్రజలతో కలిసి ప్రచారం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు విడివిడిగా వార్డుల్లోకి వెళ్లి, వైసీపీ విధానాలను వివరిస్తూ ఓటర్ల మద్దతు కోరుతున్నారు. అనంతపురం నగరపాలక సంస్థ ఎన్నికలలో మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్‌తో పాటు, వివిధ డివిజన్లలో పోటీ చేస్తున్న వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం కొనసాగిస్తున్నారు. ప్రచారంలో భాగంగా రమేష్ గౌడ్ ఇప్పటికే నగరంలోని పలు డివిజన్లను సందర్శించి, స్థానికులు, మైనార్టీ మతపెద్దలతో సమావేశమై మద్దతు కోరారు. మేయర్‌గా ఎన్నికైతే ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తానని ఆయన ప్రకటించారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710